తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
వరంగల్ - ఆదిలాబాద్
హన్మకొండ | జనగాం | ములుగు నిర్మల్ | మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి కొమురం భీం అసిఫాబాద్
మహబూబాబాద్
గురువారం
4 సెప్టెంబర్ 2025
పేజీలు : 08



# మహిళా సంఘాల అభివృద్ధే మా ధ్యేయం

- ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

**దస్తురాబాద్,సెప్టెంబరు 3 (జనంసాక్షి) :** మహిళలు అభివృద్ధికి, మహిళా సంఘాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో గ్రామ సమైక్య సంఘ నూతన భవనాన్ని ఎమ్మెల్యే ఆయన ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో ముందు ఉండాలని, అందులో భాగంగానే ప్రభుత్వం మహిళలకు వడ్డీ లేని రుణాలు అందజేస్తుందని పేర్కొన్నారు. మహిళ సంఘాలు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల్లో భాగస్వాములు మిగతా 10లో..

# వైద్యం, విద్యపై ప్రత్యేక దృష్టి సారించాలి

- విద్యార్థుల భవిష్యత్తుకు ఉపాధ్యాయుల పునాదులు వేయాలి
- సాన్‌ఫ్రాన్సిస్కోలోని భారత కాన్సుల్ జనరల్ ఐఎఫ్ఎస్ బృందం
- గణపురం ఉన్నత పాఠశాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మిల్లెట్ యూనిట్ సందర్శన




**గణపురం, సెప్టెంబర్ 3 (జనంసాక్షి) :** విద్యార్థుల భవిష్యత్తుకు ఉపాధ్యాయులే పునాదులు వేయాలని సాన్‌ఫ్రాన్సిస్కోలోని భారత కాన్సుల్ జనరల్ ఐఎఫ్ఎస్ బృందం అన్నారు. బుధవారం సాన్‌ఫ్రాన్సిస్కోలోని భారత కాన్సుల్ జనరల్ శ్రీకర్ కె. రెడ్డి, ఐఎఫ్ఎస్, బృనై భారత హై కమిషనర్ రాము అబ్బగాని, ఐఎఫ్ఎస్ లు గణపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల చెల్పూర్ మిల్లెట్ యూనిట్ లను సందర్శించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో అందిస్తున్న వైద్య సేవలను ఆరాతీశారు. అన్ని వార్డులను పరిశీలించి, ప్రజలు ఎలాంటి వ్యాధుల కారణంగా వైద్య సేవలు పొందుతున్నారో వైద్యురాలు డాక్టర్ అల్లూరి అనూష ను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలను సందర్శించారు. విద్యార్థులను ఉపాధ్యాయులు తమ పిల్లలవలే చూడాలని సూచించారు. 6వ తరగతి,10వ తరగతి విద్యార్థులతో ముకాముఖి నిర్వహించి వారి భవిష్యత్ లక్ష్యాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు డాక్టర్లు, లాయర్లు, ఆర్మీ, పోలీస్ అవ్వాలనుకుంటున్నారని చెప్పగా అభినందించారు. విద్యార్థులు రూపొందించిన మోడల్స్‌ను పరిశీలించి, సైన్స్ పట్ల మరింత ఆసక్తి కలిగేలా మార్గనిర్దేశం చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. బడిబాటలో బడికిరాని పిల్లలను ఎంతమందిని చేర్పించారో, టైమ్ టేబుల్, డ్రిల్ పీరియడ్లు, యోగా తరగతులు నిర్వహణపై విచారించారు. బడి ఈడు పిల్లలు బడికి రాకుండా ఉండొద్దని సూచించారు. అలాగే విద్యార్థులకు వైద్యులు కావడానికి ఎలా చదివారో, సన్నద్ధత ప్రత్యక్షంగా చెప్పేలా వైద్యులతో ముకాముఖి ఏర్పాటు చేయాలని సూచించారు. విద్యార్థుల భవిష్యత్తు తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని, వారిని ఉన్నతస్థాయి పౌరులుగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు. చెల్పూర్ మిల్లెట్ యూనిట్‌ను సందర్శించి, మిల్లెట్స్ తయారీ ప్రక్రియను ప్రత్యక్షంగా మిగతా 10లో..

# ఫ్రీజింగ్‌లో ఉన్న దళితబంధు నిధులు విడుదల చేయాలి

- అభయా హస్తం వేంటనే అమలు చేయలి
- రాబోయే రోజుల్లో పేద్ద ఏత్తునా ధర్నా చేస్తం
- స్థానిక ఏన్నిలముందు వెంటనే స్పష్టమైన వైఖరి తెలుపాలి




**కాటారం సెప్టెంబర్ 3 (జనంసాక్షి) :** కాటారం మండల పరిధిలోని వివిధ గ్రామాల చెందిన దళిత బంధు మంజూరైన వారు ఆశావాహులు, దళిత బందును వెంటనే విడుదల చేయాలని దళిత బంధు విషయంలో మీ ప్రభుత్వం వైఖరి తెలియజేయాలని, కాటారం అంబేద్కర్ చౌక్ ల ధర్నా ప్రోగ్రాం చేశారు. ఈ కార్యక్రమంలో ధళితబంధు సాధన సమితి జిల్లా అధ్యక్షులు నముండ్ల సంపత్, మహరాజ్ వేమునూరి జక్కయ్య, బోబ్బిలి వేంకన్న పులి రామన్న, మంథేన సమ్మన్న, ఆత్కూరి శంకర్ మేరుగు లక్మన్, లింగాల రామన్న నార రమేష్, పాగే సంతోష్, రేవేల్లి సంతోష్, మేడిపల్లి సతీష్ మేడిపల్లి వేంకన్న, పంతాకాని లస్మన్న, చకినారపు చందుకిష్టస్వామి అడ్డురి స్వామిమంత్రి రాజభాపు ఆటో తేలంగాణ శేఖర్, జాడి శేఖర్ కట్ల రమేష్ వేములవాడ రాజన్న , స్పేషల్ థ్యాంక్స్ కేవిపియస్ నాయకులు ఆత్కూరి శ్రీధర్, ప్రజాసంఘాలా నాయకులు, నేతకాని సంఘం శ్రీశైలం, లింగన్న తదితరులు పాల్గొన్నారు.



# గిరిజన తెగల మధ్య చిచ్చుపెడుతున్న రేవంత్ రెడ్డి

- లంబాడీల జోలికి వస్తే ఖబర్దార్

**మహబూబాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 3 (జనం సాక్షి):** మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో ఎల్.హెచ్.పి.ఎస్ మహబూబాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో ఎల్.హెచ్.పిఎస్ ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జ బోడ లక్ష్మణ్ నాయక్ ఎల్ హెచ్ పి ఎస్ జిల్లా అధ్యక్షుడు ఆంగోత్ చందులాల్ మాట్లాడుతూ లంబాడీలను ఎస్టీ జాబితా నుండి తీసివేయాలని భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు మాజీ ఎంపీ సోయం బాబూరావు లు సుప్రీం కోర్టులో ఎస్టీ జాబితా నుండి లంబాడి కులస్తులను తీసివేయాలని పెట్టిన పిటిషన్ ను తక్షణమే వెనక్కి తీసుకోవాలని వారు అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు లంబాడిలకు వ్యతిరేకంగా ఎస్టీ జాబితా నుండి తీసివేయాలని సుప్రీం కోర్టులో దాఖలు చేసిన తెల్ల వెంకటరావు సోయం బాబురావును తక్షణమే కాంగ్రెస్ పార్టీ సస్పెండ్ చేయాలని వారు డిమాండ్ చేశారు. లంబాడీలను 1976లో ఎస్టీ జాబితాలో ఆర్టికల్ 342 ప్రకారం 108 చట్టం ద్వారా ఎస్టీ జాబితాలో పొందుపరచడం జరిగిందని వారు పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో దాదాపుగా 65 లక్షల మంది లంబాడీలు ఉన్నారని 1976 సంవత్సరంలో పార్లమెంటులో బిల్లు పాసై రాష్ట్రపతి ఆమోదం తెలిపి కేంద్ర ప్రభుత్వం ఆర్డినెన్స్ ద్వారా ఎస్టీ జాబితాలో లంబాడీలను చేర్చారని, నిబంధనలకు అనుగుణంగానే ఎస్టీ జాబితాలో లంబాడీలను చేర్చారని కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు తప్పుడు ప్రచారం చేసి వారి రాజకీయ పబ్బం కోసం గిరిజన తెగల మధ్య చిచ్చు రేపి రాజకీయ స్వలాభం చూస్తున్నారని అన్నారు. ఆదివాసీలు ఆయా రాష్ట్రాల్లో ఆయా రిజర్వేషన్లలో కొనసాగుతున్నారని లంబాడీలు కూడా భారతదేశంలో మూడు రాష్ట్రాల్లో ఎస్టి జాబితాలో 18 రాష్ట్రాల్లో ఎస్సీలుగా కొనసాగుతున్నారని అన్నారు. వివిధ రాష్ట్రాల్లో వివిధ సామాజిక సాంస్కృతిక పరంగా ఆయా రాష్ట్రాల్లో రిజర్వేషన్లను కొనసాగుతున్నారని తెలంగాణలో లంబాడీలు ఎస్టీ జాబితాలో కొనసాగుతున్నారని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్ఎస్ఓ జిల్లా అధ్యక్షులు బోడా చందులాల్ ఎల్ హెచ్ పి ఎస్ జిల్లా నాయకులు అజ్మీర శ్రీనివాస్ నాయక్ మూడ్ రవి నాయక్ బానోత్ పవన్ నాయక్ బాణోత్ భాస్కర్ నాయక్ కృష్ణ నాయక్ ఇస్లావత్ కేశ్య నాయక్ మీట్యా నాయక్ సుధాకర్ నాయక్ నరేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# 20 వేలు లంచం తీసుకుంటూ పట్టుబడిన పంచాయతీ కార్యదర్శి

- కార్యదర్శి వెంకట స్వామిని రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్న ఏసీబీ అధికారులు



**మంచిర్యాల ప్రతినిధి, సెప్టెంబర్ 3 (జనంసాక్షి) :** మంచిర్యాల జిల్లాలో ఏసిబి అధికారులు లంచగొండి అధికారులపై కొరడా ఝుళిపించిన ఘటన మరువక ముందే మరో అవినీతి తిమింగలం ఏసీబీ దాడిలో పట్టుబడింది.

వార్త మెయిన్ 7లో

## స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ మండల కార్యదర్శిగా సూరం రాము ఎన్నిక



**శాయంపేట, సెప్టెంబర్3( జనం సాక్షి)** శాయంపేట మండల స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కార్యదర్శిగా డాక్టర్ సూరం రాము ఫిజికల్ డైరెక్టర్ జెడ్ పి హెచ్ ఎస్ (బాలుర) శాయంపేట ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు మండల విద్యాశాఖ అధికారి గడ్డం బిక్షపతి తెలిపారు.బుధవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల శాయంపేట లో జరిగిన సమావేశంలో మండలంలోని వివిధ పాఠశాలల్లో పనిచేస్తున్న పీఈటి మరియు పిడి లు అందరూ కలిసి ఏకగ్రీవంగా ఎన్నికైనందుకు సూరం రాము ని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో గడ్డం బిక్షపతి, జడ్.పి.హెచ్.ఎస్ బాయ్స్ ఇన్చార్జి ప్రధానోపాధ్యాయురాలు జి. పద్మ టి.ఆర్.టి. ఎఫ్ జిల్లా అధ్యక్షులు బాసిరి రాజి బాపు రావు, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## బ్రిడ్జి పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

### మానుకోట పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్



**గూడూరు,సెప్టెంబర్03(జనంసాక్షి):** భూపతిపేట,గుంజేడు,గ్రామ మధ్య ఆగిపోయిన బ్రిడ్జి పనులను వెంటనే పూర్తి చేయాలనీ మానుకోట పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ అధికారులను ఆదేశించారు. భూపతిపేట,గుంజేడు గ్రామాల మధ్య గత 4సంవత్సరాల క్రితం రోడ్ మధ్యలో నిర్మించిన బ్రిడ్జి పూర్తిస్థాయిలో పనులు పూర్తిచేయక పోవడంతో, చేసిన పనులు అస్తవ్యస్తంగా ఉండడంతో ప్రయాణికులు,నిత్యం అమ్మవారి దర్శనానికి వెళ్లే భక్తులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారనే విషయాన్ని మానుకోట పార్లమెంట్ సభ్యులు పోరిక బాలరాంనాయక్ దృష్టికి తీసుకువెళ్లగా,వెంటనే స్పందించిన పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ బుధవారం అట్టి బ్రిడ్జి ని స్థానిక కాంగ్రెస్ నాయకులతో సందర్శించి, సంబంధిత అధికారులకు,త్వరితగతిగా పనులు పూర్తిచేయలని ఆదేశాలు జారిచేశారు. అధికారులు సాధ్యమైనంత త్వరగా పనులు ప్రారంభిస్తామని, ప్రజలందరికి అందుబాటులోకి వచ్చేలా రోడ్,బ్రిడ్జి పనులు పూర్తిచేస్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నునావత్ రమేష్ నాయక్,జిల్లా నాయకులు మాధవపెద్ది అమరేందర్ రెడ్డి,వెంగంపేట ,భూపతిపేట మాజీ సర్పంచ్ లు కట్ల భవాని విష్ణు,ఆవుల కవితఆశోక్,మండల బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పెసరి శివ,మండల నాయకులు కన్నెబోయిన వెంకన్న,హెచ్చు శివ,మండల మల్లేష్, వాంకుడోత్ వెంకన్న,బొంత ముత్తయ్య, గుగులోత్ రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీ బిల్లు వసూల్ అభివృద్ధి నిల్

### సిపిఎం పార్టీ నాయకులు బాణాల రాజన్న

**మరిపెడ సెప్టెంబర్ 3 (జనంసాక్షి)** మున్సిపాలిటీ పన్నులను వసూలు చేయడమే కాదు అభివృద్ధి పనులు కూడా చేయాలి అని సిపిఎం పార్టీ నాయకులు బాణాల రాజన్న అన్నారు.
మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలో రామ విలాస్ బజార్ రోడ్డు నిర్మాణం చేయడంలో గత మూడు సంవత్సరాల నుండి ఇంతవరకు పూర్తి చేయలేదు అందువలన రోడ్డు గుంతల మయంగా తయారయిందని రామ విలాస్ బజారు వ్యాపార కేంద్రంగానే కాకుండా ప్రభుత్వ మోడల్ స్కూల్ దామోదర్ రెడ్డి కాలేజీ ప్రవేట్ స్కూల్ వేలాది మంది పిల్లలు ప్రజలు నడుస్తు ఉంటారు అని తెలిసిన రోడ్డు నిర్మాణం మాత్రం పూర్తి కాలేదు ఇప్పటికైనా మున్సిపాలిటీ కమిషనర్ మున్సిపాలిటీ ఆఫీసర్లు వెంటనే స్పందించి వేగవంతం చేయాలని మరి ఇక్కడ మున్సిపాలిటీ పూల బజార్ గాని సేవా నగర్ గాని ప్రభుత్వ గవర్నమెంటు హాస్పిటల్ గాని సర్వే చేయించి రోడ్ల నిర్మాణం చేపట్టకపోతే మున్సిపాలిటీ ప్రజలను సమీకరించి మున్సిపాలిటీ ఆఫీసులో ముందు దశల వారి పోరాటం చేస్తామని సిపిఎం నాయకులు బాణాలు రాజన్న హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు తాటికొండ అనంత చారి దొంతు సోమన్న బాణాల ఎల్లయ్య మాలి బాలాజీ మాలి ప్రతాప్ సింగ్ మునావర్ నాగేశ్వరావు మాలి రామ్ సింగ్ హెూషన్నా థ్ మోత్కూరి ఎస్.కె మీరా, సాబ్ యాకూబ్ పాషా తదితరులు పాల్గొన్నారు



## సౌత్ ఇండియా కరాటే టోర్నమెంట్‌లో ములుగు విద్యార్థుల ఘన విజయం



**ములుగు ప్రతినిధి,సెప్టెంబర్ 03(జనంసాక్షి).** బెంగళూరు లో ఆగస్టు 30, 31 తేదీల్లో జరిగిన 4వ సౌత్ ఇండియా కరాటే ఛాంపియన్ షిప్ %–%2025 లో ములుగు జిల్లా విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచారు. దక్షిణ భారత రాష్ట్రాల నుండి వందలాది మంది పోటీల్లో పాల్గొన్న సందర్భంలో, ములుగు విద్యార్థులు తమ ప్రతిభను చాటుకుని పతకాలను సాధించడం జిల్లా గర్వకారణంగా నిలిచింది. ఈ పోటీల్లో 13 ఏళ్ల వయస్సు విభాగం ం55 కేజీ కేటగిరీలో కుంటా వర్షిత్ బంగారు పతకం గెలిచాడు. సబ్ జూనియర్ 9 ఏళ్ల కాటా విభాగంలో ఉరుకొండ అఖిలేష్ కుమార్ వెండి పతకం సాధించగా, జూనియర్ బాయ్స్ -68 కేజీ విభాగంలో బడవత్ దినేష్ కాంస్య పతకం గెలిచి జిల్లాకు కీర్తి తీసుకువచ్చారు.విజేతలను జిల్లా క్రీడా అధికారి యం సర్దార్ సింగ్ సన్మానించి, విద్యార్థుల కృషి, తల్లిదండ్రుల సహకారం, కోచ్‌ల శిక్షణ వల్లే ఈ విజయాలు సాధ్యమయ్యాయని అభినందించారు.ఈ సందర్భంగా కరాటే కోచ్ ఎండీ హుస్సైన్, రెజ్లింగ్ కోచ్ సతీష్, క్రికెట్ కోచ్ సందీప్, సైక్లింగ్ కోచ్ శ్రీరామ్, జిల్లా క్రీడాశాఖ జూనియర్ అసిస్టెంట్ లావణ్య కుమారి విద్యార్థులను అభినందించారు. ఈ విజయాలు ములుగు జిల్లాలో క్రీడా రంగాన్ని మరింత ముందుకు తీసుకెళ్తాయని, విద్యార్థులు క్రమశిక్షణతో శిక్షణ కొనసాగిస్తే భవిష్యత్తులో జాతీయ, అంతర్జాతీయ స్థాయిల్లోనూ మెరిసే అవకాశం ఉంది అని వారు అన్నారు.

## ప్రతి విద్యార్థి మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా పోరాడి నవ సమాజ నిర్మాణానికి తోడ్పడాలి



**ములుగు ప్రతినిధి,సెప్టెంబర్ 02(జనంసాక్షి).** ములుగు ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు మారకద్రవ్యాల వ్యతిరేక అవగాహన కార్యక్రమానికి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాల్ రావు ముఖ్యఅతిథిగా విచ్చేసి కళాశాల విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, మారకద్రవ్యాలకు వ్యతిరేకంగా పోరాడి నవ సమాజ నిర్మాణానికి ఏర్పాటులో ప్రతి ఒక్కరి బాధ్యత అని, విద్యార్థులు మార్గద్రవ్యాలకు నో చెప్పండి భవిష్యత్తు జీవితానికి ఎస్ చెప్పి ఆరోగ్యాన్ని మరియు భవిష్యత్తు జీవితాన్ని పెంపొందించి బంగారు భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని విద్యార్థులకు తెలిపారు. ధూమపానం, గంజాయి చెరస్, కొకైన్, హెరాయిన్, మద్యపానం లాంటి అలవాట్ల తో మానసిక ఒత్తిడికి గురై, నిద్ర పట్టకపోవడం, తలనొప్పి, ఎవరితో మాట్లాడకపోవడం, చదువులో మరియు ఆటలో వెనుకపడటం, అందరితో కలిసి ఉండకపోవడం మొదలకు విషయాలతో ఆరోగ్యము దెబ్బతిని బంగారు భవిష్యత్తు దెబ్బతింటుందని వివరించారు. పై అలవాట్లకు నో చెప్పి, వాకింగ్, వ్యాయామం మరియు యోగా లాంటి కార్యక్రమాలు పాటించి శరీర అభివృద్ధి తో పాటు అభివృద్ధితో పాటు ఆరోగ్యకరమైన భవిష్యత్తుతో పాటు మంచి జీవన ప్రయాణాన్ని కొనసాగించవచ్చు అని జిల్లా వైద్యాధికారి డాక్టర్ గోపాల్ రావు వివరించారు. ఈ కార్యక్రమంలో జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ వైద్య ఆరోగ్యశాఖ తెలిపిన ఆరోగ్య సూత్రాలను పాటించి, మారకద్రవ్యాలకు దూరంగా ఉండి సమాజంలో విలువలతో కూడిన జీవన ప్రమాణాన్ని పెంపొందించుకోవాలని విద్యార్థిని విద్యార్థులకు హితబోధ చేశారు. ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ప్రసాద్, ప్రభుత్వ జూనియర్ కళాశాల లెక్చరర్లు, ఆరోగ్య కార్యకర్త పూల్ బంద్, రవి, విద్యార్థులు పాల్గొన్నారు.

## యూరియా కావాలంటూ జాతీయ రహదారిపై బైఠాయించిన బిఆర్ఎస్ నేతలు



### కెసిఆర్ పై సీబీఐ విచారణకు ఆదేశాలు సిగ్గుచేటు

### మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి

**శాయంపేట సెప్టెంబర్ 3( జనం సాక్షి)** శాయంపేట మండలం, మందారిపేట జాతీయ రహదారి పై బైఠాయించి రైతులకు యూరియా కొరత లేకుండా చేయాలని అదే విధంగా ప్రపంచంలోనే అతిపెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ని నిర్మించి భారత దేశంలోనే తెలంగాణ రాష్ట్రాన్ని అన్నపూర్ణ రాష్ట్రంగా మార్చిన కేసీఆర్ పై వేసిన సిబిఐ విచారణను ఎత్తివేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి .ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గండ్ర మాట్లాడుతూ..రైతులు యూరియా దొరకక తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అకాల వర్షాలకు ఎంతోమంది రైతులు తీవ్రమైనటువంటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. శాసనసభ లో రైతులు ఎదుర్కొంటున్న కష్టాలు, బాధల గురించి చర్చించి ,వాటికి ఏమైనా పరిష్కారం ఇస్తారేమోనని అనుకున్నాం.కానీ రేవంత్ రెడ్డి తెలంగాణ జీవనధార రైతులకు సంజీవనిలాంటి కాళేశ్వరం ప్రాజెక్టు కట్టి రైతులకు నీళ్ళు ఇచ్చి తెలంగాణ రాష్ట్రాన్ని వరి పండించే రాష్ట్రాల్లో నెంబర్ వన్ రాష్ట్రంగా నిలిపి, తెలంగాణ రాష్ట్రం కొరకు ఉద్యమాలకు శ్రీకారం చుట్టి, తన పదవులను పక్కకు పెట్టి తెలంగాణ కొరకు పోరాటం చేసి తెలంగాణ సాధించి, పదేండ్లు ముఖ్యమంత్రిగా ఉండి,తెలంగాణ రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపించి రైతులకు కరెంట్ కష్టాలు లేకుండా,యూరియా కష్టం లేకుండా,రైతుకు పెట్టుబడి సాయం ఇచ్చి, రైతుకు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి రైతు సంక్షేమం కొరకు పాటుపడిన రైతు నాయకుడు కేసీఆర్ మీద కుట్ర పూరితంగా అధికారం లోకి రాగానే కేసీఆర్ ఇమేజ్ డ్యామేజ్ చేసేవిధంగా శాసనసభ సమావేశం పెట్టి ఒక్క ఘోష్ కమీషన్ వేసి, ఒక్క చెత్త కమీషన్ ఇచ్చినట్టువంటి ఏకపక్ష అభిప్రాయాన్ని పరిగణలోకి తీసుకుని ముందుకు పోతుంటే,అది చాలదు అన్నట్టు సిబిఐ ఎంక్వయిరీ చేయాలని చెప్పడం చాలా దుర్మాగం అని అన్నారు.రేవంత్ రెడ్డి, కేసీఆర్ కి బేషరతుగా క్షమాపణ చెప్పి సిబిఐ విచారణ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. స్థానిక సీఐ రంజిత్ రావు, ఎస్సై పరమేశ్వర్ పోలీస్ సిబ్బంది వచ్చి నిరసన కార్యక్రమాన్ని విరమింప చేశారు.అనంతరం మండల కేంద్రంలోని యూరియా సరఫరా కేంద్రాలను పరిశీలించారు.గండ్ర తో మహిళా రైతులు కన్నీళ్లు పెట్టుకుంటూ కాంగ్రెస్ ప్రభుత్వం యొక్క పరిపాలనలో వారు పడుతున్న బాధల గోడు వెళ్లబోసుకున్నారు. గండ్ర వెంకటరమణారెడ్డి మండల అగ్రికల్చర్ అధికారితో ఫోన్లో మాట్లాడి ఒక్క సిస్టమ్ ప్రకారంగా ఏ గ్రామంలోని రైతులకు అదే గ్రామంలో ఒక్క పద్ధతి ప్రకారంగా టోకెన్ సిస్టమ్ పెట్టి యూరియా సరఫరా చేయాలని తెలుపుతూ,రైతులను ఇబ్బందులకు గురిచేయొద్దని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో శాయంపేట మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# సహకార స్ఫూర్తిని కొనసాగించిన దార్శనీకుడు మాదాడి సత్యనారాయణ రెడ్డి



**మంథని, (జనంసాక్షి) :** సహకార సంఘం అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తూ సహకార స్ఫూర్తిని కొనసాగించిన దార్శనీకుడు మాదాడి సత్యనారాయణ రెడ్డి అని నాఫ్స్కాబ్, కరీంనగర్ డీసీసీబీ చైర్మన్ కొండూరు రవీందర్ రావు, బ్యాంకు సీఈఓ సత్యనారాయణ రావు, మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ అన్నారు. బుధవారం కరీంనగర్ లో కెడిసిసి బ్యాంక్ మాజీ ఉపాధ్యక్షులు, మంథని మాజీ సింగిల్ విండో చైర్మన్ మాదాడి సత్యనారాయణ రెడ్డి ప్రథమ వర్ధంతి సందర్భంగా సత్యనారాయణ రెడ్డి చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ మాట్లాడుతూ.. సత్యనారాయణ రెడ్డి రాజకీయాల్లో చాలా అరుదుగా ఉంటూ ఒక విలక్షణమైన వ్యక్తిత్వం కలిగిన నాయకుడు అని అన్నారు.సత్యనారాయణ రెడ్డి సింగిల్ విండో చైర్మన్, కెడిసిసి బ్యాంక్ ఉపాధ్యక్షులుగా ఎన్నికై మంథని ప్రాంత రైతులకు సంఘం ద్వారా వివిధ రకాల రుణాలు అందించడం జరిగిందని అన్నారు. అంతేగాకుండా పెంకుటిల్లులో ఉన్న సంఘ కార్యాలయానికి సత్యనారాయణ రెడ్డి, అప్పటి పాలకవర్గం సమిష్టి కృషితో పక్కా భవన నిర్మాణం కోసం డిసిఎంఎస్ భూమిని అతి తక్కువ ధరకు కొనుగోలు చేసి కార్యాలయ భవన నిర్మాణం, గోదాం నిర్మాణం చేపట్టారని అన్నారు. అంతేగాకుండా దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో అప్పటి పౌర సరఫరాల శాఖ మంత్రి, ప్రస్తుత ఐటీ, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సహకారం తో సహకార సంఘాల ద్వారా వరి ధాన్యం కొనుగోళ్లు నిర్వహించడానికి కేంద్రాల మంజూరు తీసుకువచ్చి విజయవంతంగా నిర్వహించారన్నారు. క్లిష్ట పరిస్థితుల్లో కూడా రైతులకు ఎరువుల కొరత లేకుండా తీర్చిన ఘనత సత్యనారాయణ రెడ్డి దని అన్నారు. అలాగే సత్యనారాయణ రెడ్డి హయాంలో వెంకటాపూర్ లో గోదాం నిర్మాణం కోసం భూమి కొనుగోలు చేయడం జరిగిందని అన్నారు. సత్యనారాయణ రెడ్డి స్ఫూర్తిని కొనసాగిస్తూ సహకార సంఘాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో కెడిసిసి మాజీ డీజీఎం రవీందర్ రావు, మాజీఎంపీపీ మాదాడి శ్రీనివాస్ రెడ్డి, నాయకులు నాంపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పత్తి దిగుమతి సుంకం జీఓ ఉపసంహరించుకోవాలి

## కిసాన్ మోర్చా నాయకులు



**రామగుండం, జనంసాక్షి :**అమెరికా సామ్రాజ్య వాదులకు తలొగ్గి కేంద్ర ప్రభుత్వం పత్తి పై దిగుమతి సుంకాన్ని తొలగిస్తూ జీఓ జారీ చేసిందని. వెంటనే కేంద్ర ప్రభుత్వం ఈ జీఓ ను ఉపసంహరించుకోవాలని. సంయుక్త కిసాన్ మోర్చా నాయకులు డిమాండ్ చేసారు. ఎస్ కే ఎం కేంద్ర రాష్ట్ర పిలుపులో భాగంగా బుధవారం. అంతర్గాం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టి తహసీల్దార్ తూమ్ రవీందర్ పటేల్ కు వినతిపత్రం ఇచ్చి మాట్లాడారు. పత్తి పంటకు కనీస మద్దతు ధర రూ 10.075 నిర్ణంచాలని. రైతులకు సంపూర్ణ రుణమాఫీ చేయాలనీ. ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాలకు రూ 25 లక్ష్యల పరిహారం ఇవ్వాలని. వర్షాలతో పంట దెబ్బతిన్న రైతులకు పరిహారం ఇవ్వాలని. ప్రతి రైతుకు సకాలంలో ఎకరాకు 3 బస్తాల యూరియా ఇవ్వాలని డిమాండ్ చేసారు ఈ కార్యక్రమంలో నాయకులు ఎల్ భీమయ్య. ఎం చంద్రయ్య. నర్సింగారావు. వెంకన్న. మల్లేష్. శంకర్ తెజేశ్వర్. ఓదెలుపాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

## నిజామాబాద్ జిల్లా కలెక్టర్ టి. వినయ్ కృష్ణా రెడ్డి

## ఎరువుల గోడౌన్, పల్లె దవాఖానను తనిఖీ చేసిన కలెక్టర్



**నిజామాబాద్ జిల్లా బ్యూరో సెప్టెంబర్ 03 (జనం సాక్షి) :**నిజా మాబాద్ జిల్లా వ్యాప్తంగా అధికా రులు సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని నిజామా బాద్ జిల్లా కలెక్టర్ టి. వినయ్ కృష్ణా రెడ్డి ఆదేశించారు. జిల్లాలోని జక్రాన్ పల్లి, డిచ్ పల్లి మండ లాలలో కలెక్టర్ బుధవారం ఆకస్మి క తనిఖీలు చేశారు. డిచ్పల్లి మండలం నడిపల్లి గ్రామం లోని పల్లె దవాఖానాను సందర్శించిన కలెక్టర్, ప్రజలకు అందిస్తున్న వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది హాజరును తనిఖీ చేశారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని, సీజనల్ వ్యా ధులు సోకకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. అంతకుముందు కలెక్టర్ జక్రాన్పల్లి మండలం పడకల్ గ్రామంలో సహకార సంఘం ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఎరువుల గోడౌన్ ను తనిఖీ చేశారు. గిడ్డంగిలో నిలువ ఉన్న ఎరువులను పరిశీలించారు. ఈ సీజన్ లో ఇంకా ఎంత మొత్తంలో యూరియా ఎరువుల అవసరం పడుతుందని ఆరా తీశారు. స్టాక్ కొంత మిగిలి ఉండగానే, ఇండెంట్ పెట్టి కొత్త స్టాక్ తెప్పించుకోవాలని మండల వ్యవసాయ అధికారిణి దేవికకు సూచించారు. ప్రస్తుత ఖరీఫ్ తరహాలోనే వచ్చే యాసంగి సీజన్ కు సంబంధించి కూడా ఎరువుల కొరత తలెత్తకుండా రైతుల అవసరాలకు సరిపడా ఎరువులు అందుబాటులో ఉండేలా ఇప్పటి నుండే ప్రణాళికాబద్దంగా వ్యవహరించాలని అన్నారు. కాగా, పడకల్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల ప్రగతి గురించి కలెక్టర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి రాకేష్ ను అడిగి తెలుసుకున్నారు. ఇల్లు మంజూరు అయిన లబ్ధిదారులు అందరూ నిర్మాణాలు చేపట్టేలా క్షేత్రస్థాయిలో పక్కాగా పర్యవేక్షణ జరపాలన్నారు. కలెక్టర్ వెంట స్థానిక అధికారులు ఉన్నారు.

# ఇందిరమ్మ ఇళ్లకు మార్కింగ్ చేసిన ఎంపిడిఓ

**పిట్లం సెప్టెంబర్ 03(జనం సాక్షి)**పిట్లం మండల కేంద్రంలోని స్థానిక ఎస్సీ కాలనీలో బుధవారం రోజున ఎంపిడిఓ రఘు ఇందిరమ్మ ఇళ్ల కు మార్కింగ్ చేయడం జరిగింది . ఎంపిడిఓ రఘు మాట్లాడుతూ లబ్ధిదారులు వీలైన త్వరగా పనులను ప్రారంభించాలని సూచించారు . ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి బలరాం, సీనియర్ నాయకులు రాంరెడ్డి , మోహన్ రెడ్డి , బలరాం , ఇందిరమ్మ ఇంటి కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు .



# జమ్మికుంటలో అన్ని గ్రామాల హమాలీల విస్తృతస్థాయి సమావేశం



**జమ్మికుంట, సెప్టెంబర్ 3 (జనం సాక్షి):**ఆల్ మండల హమాలి యూనియన్ సిఐటియు జిల్లా 12వ మహాసభలను జయప్రదం చేయాలని గురువారం జమ్మికుంట మండలం లోని అన్ని గ్రామాల హమాలీల విస్తృత స్థాయి జనరల్ బాడీ సమావేశంను మండల కేంద్రంలోని సిఐటియు ఆఫీసులో జరిపారు.ఈ కార్యక్రమానికి సిఐటియు ఆల్ మండల్ హమాలి యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి యు.శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ బిజెపి అధికారంలోకి వచ్చిన పది సంవత్సరాల కాలంలో ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలు ముందుకు తీసుకువస్తుందని, అదేవిధంగా దశాబ్ద కాలంలో కార్మికులు పోరాటాలతో సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేస్తూ కార్మిక వర్గాన్ని బలిచ్చే నాలుగు లేబర్ కోట్లు తీసుకురావడం జరిగిందన్నారు. ఈ చర్యలు భారత రాజ్యాంగంలో ఆర్టికల్స్ 19, 21, 21, 24, 29 కి విరుద్ధమైనదని, కోడ్స్ అమలు జరిగితే కార్మిక సంఘాలు ఏర్పాటు అష్టతరం అవు తుందని, కార్మికుల సమిష్టి బేరా సారాలు శక్తి నిర్వీర్యం చేయబడు తుందని, ఉద్యోగ ఉపాధి భద్రత కోల్పోతా రన్నారు. కార్మిక శాఖ కూడా నిరీక్షణ విరియం చేయబడు తుందని, కావున పోరాడి సాధించుకున్న 29 చట్టాలను యధావిధిగా కొనసాగించాలని, పనిభారం తగ్గించాలని, సంక్షేమ పథకాలు అమలు చేయాలని, నాలుగు లేబర్ కోట్లు రద్దు చేయాలని ఈ మహాసభలలో చర్చించి రాబోవు రెండు సంవత్సరాల కాలం లో పోరాటాలను రూపొందించుకోవడం జరుగుతుందని తెలిపారు. అనంతరం జమ్మికుంట మండలం హమాలి యూనియన్ కమిటీ వేసుకోవడం జరిగిందన్నారు. ఈ కమిటీలో ఆల్ మండల్ హమాలి యూనియన్ మండల అధ్యక్షులుగా జక్కుల రమేష్ యాదవ్ ను, కార్యదర్శిగా ముద్దమల్ల కుమార్ ను, కోశాధికారి గా రాచపల్లి ఐలయ్యను అలాగే కమిటీ సభ్యులుగా చల్లకుమార్,ఎం.రాజయ్యలు ఎన్నిక కాబడ్డారు.

# చించోలి ఎస్ఎంసీ చైర్మన్ మృతి



**నిజామాబాద్ జిల్లా బ్యూరో సెప్టెంబర్ 03 (జనం సాక్షి) :**కామారెడ్డి జిల్లా బీర్కూర్ మండలంలోని మండల పరిషత్ ప్రాదమిక పాఠశాల, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ పిరాయిల సాయవ్వ అనారోగ్యంతో బుధవారం మృతి చెందారు. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం పిరాయిల సాయవ్వ గత మూడు రోజుల క్రితం జ్వరం రావడంతో అనారోగ్యానికి గురైందని తెలిపారు. దీంతో ముందుగా ఆమెను బాన్సువాడ ఏరియా దవాఖానకు తరలించారని, అక్కడి నుండి నిజామాబాద్ కు తరలించగా చికిత్స పొందుతూ ఆమె మృతి చెందినట్లు వారు తెలిపారు. ఇదిలా ఉండగా పీరాయిల సాయవ్వ భర్త బస్వయ్య మహారాష్ట్ర నుండి ఇల్లరికం రాగా అయన గతంలనే చిన్న వయసులో ఉన్నప్పుడే చనిపోయారు. సాయవ్వ తండ్రి రామయ్య సైతం తన చిన్నతనంలోనే మరణించాడు. ప్రస్తుతం సాయవ్వ కూడా మృతి చెందడంతో ఆమె ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె అనాధలుగా మిగిలిపోయారు. వీరికి వారి అమ్మమ్మ గంగవ్వ మాత్రమే పెద్దదిక్కుగా మిగిలింది. ఈ హృదయ విధారక ఘటనతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

# జాతీయ స్థాయి కిక్ బాక్సింగ్ పోటీల్లో

## జిల్లా విజేతలు



**సిరిసిల్ల టౌన్ సెప్టెంబర్3( జనం సాక్షి)** సిరిసిల్ల జిల్లా కు చెందిన ఐదుగురు విద్యార్థిని విద్యార్థులు జాతీయ స్థాయికి బాక్సింగ్ పోటీల్లో పాల్గొని పథకాలు సాధించారు తమిళనాడు రాష్ట్రంలోని చెన్నై నెహ్రూ ఇండోర్ స్టేడియంలో జరిగిన జాతీయ స్థాయి కిక్ బాక్సులు మాస్టర్ వడ్నాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో పాల్గొని పథకాలు సాధించారు విద్యార్థిని విద్యార్థులైన గజ్జెల స్వేదిక, యుతిక, శివేష్ ,షేక్ అజార్ మొహిద్దిన్ లను పలువురు అభినందించారు.

# ఐకెపి సీసీ ని సన్మానించిన పూర్వ విద్యార్థులు



మంథని, (జనంసాక్షి) : పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండల కేంద్రంలో ఐకెపి సీసీగా బదిలీపై వచ్చిన చేలకలపల్లి బిక్షపతి ని బుధవారం పూర్వ విద్యార్థులు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రవ ంలో కమాన్ పూర్ హైస్కూల్ 1998-1999 బ్యాచ్ మిత్రులు నాయిని గంగాధర్, జాబు సతీష్ కుమార్, కోలేటి శివ కుమార్, రేవెల్లి శంకర్, పిట్టల తిరుపతి, మెడగొని విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రీన్ జోన్ లోనే వీధి వ్యాపారాలు జరగాలి




**పరకాల, సెప్టెంబర్ 3 (జనం సాక్షి):**పరకాల మున్సిపాలిటీ పరిధిలో రద్దీగా ఉండే వీధులలో ప్రజలు, ప్రయాణికులకు అసౌకర్యం కలగకుండా గుర్తించబడి కేటాయించిన గ్రీన్ జాన్ లో మాత్రమే వీధి వ్యాపారాలు జరగాలని పరకాల మున్సిపల్ కమిషనర్ కే సుష్మ తెలిపారు. బుధవారం రోజున పట్టణంలో వీధి వ్యాపారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ విక్రయ ప్రాంతాలను జోన్లుగా విభజించారని నిత్యం రద్దీగా ఉండే వీధులను రెడ్ జోన్లో, రద్దీ తక్కువగా ఉండే ప్రాంతాలను అంబర్ జోన్లో, ప్రజలకు సౌకర్యవంతంగా ఉండే ప్రదేశాలను గ్రీన్ జోన్లుగా విభజించామని వీది వ్యాపారులకు అవగాహన కల్పించారు. పాదచారులు, వాహనదారులకు అసౌకర్యం కల్పిస్తూ, ప్రమాదాల కారణమవుతూ వీధి వ్యాపారాలు చేయరాదని, వారికి కేటాయించబడిన గ్రీన్ జోన్ లోనే వ్యాపారాలు కొనసాగించాలని సూచించారు. రోడ్డు ఆక్రమించుకొని వ్యాపారాలు చేసే వారు వెంటనే ఖాళీ చేసి వారికి కేటాయించిన స్థలంలోనే వ్యాపారాలు కొనసాగించాలని లేకుంటే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పరకాల సిఐ వి. క్రాంతి కుమార్, ఏ ఈ సిహెచ్ రంజిత్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# అంతర్జాతీయ కరాటే పోటీల్లో గీతాంజలి

## పాఠశాల విద్యార్థుల ప్రతిభా



**నర్సంపేట సెప్టెంబర్ 3 (జనం సాక్షి)**గీతాంజలి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్లో చదువుతున్న 9 వ తరగతి విద్యార్థిని. పి. సమన్విత మరియు 7 వ తరగతి చదువుతున్న పి. సాత్విక్ అనే విద్యార్థులు, "బ్రూస్అప్' బెవి కూన్ డూ అనే సంస్థవారు ఇటీవల హైద్రాబాద్లో స్వాహించిన ఇంటర్నేషనల్ చాంపియన్ ఓపెన్ ఆల్ స్టైల్స్ మార్షల్ పోటీలో పాల్గొని జూనియర్స్ విభాగంలో మొదటి బహుమతులు సాధించారు. ఈ సందర్భంగా పాఠశాలలో గీతాంజలి విద్యాసంస్థల చైర్మెన్ డాఎం వేముల పల్లి సుబ్బారావు. వారిని అభినందించి శుభాకాంక్షలు తెలియజేసారు, పిల్లలో ఉన్న ప్రతిభను గుర్తించి ప్రోత్సహించే తల్లిదండ్రులు ఉన్నందునే విద్యార్థులు ఇలాంటి ఘన విజయాలు సాధిస్తారు. అని కొనియాడారు. అనంతరం ప్రిన్సిపాల్ ఎ. రాజేష్ . మాట్లాడుతూ కరాటే లాంటి అత్మ రక్షణ కళలో నేర్చు సాధించాలంటే ఎంతో నేర్పు, ఓర్పు అవసరం అన్నారు. దాన్ని అదిగమించి విజయం సాధించిన విధ్యార్థులను అభినందిస్తూ ఇలాంయా అత్మ రక్షణ కళలు సమాజం క్షేమం కోసం ఉపయో -గించాలని తెలిపారు. ఈ కార్య క్రమంలో ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు. మరియు విద్యార్థులు విజయం సాధించిన విద్యార్థులకు మీరు ఇంకా ఎన్నో విజయాలు సాధించాలిని కోరుతూ అభినందనలు తెలిపారు.

# గూడూరులో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మృతి



**పాలకుర్తి, సెప్టెంబరు 03 (జనంసాక్షి)** మండలంలోని గూడూరు గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు వైట్ల లక్ష్మీపతి (70) బుధవారం తెల్లవారు జామున గుండెపోటుతో మృతి చెందినట్లు ఆయన కుమారుడు శ్రీనివాస్ తెలిపారు. గ్రామంలో గత యాభై ఏళ్ల నుంచి కాంగ్రెస్ పార్టీ కోసం విశేష కృషి చేశారు. పాలకుర్తి ఎఫ్ఎస్సీఎస్ డైరెక్టర్ గా, కొడకండ్ల మార్కెట్ కమిటి డైరెక్టర్గా, సుదీర్ఘకాలం పాటు కాంగ్రెస్ పార్టీ గూడూరు అధ్యక్షుడుగా పని చేశారు. ఆయన ఆకస్మిక మరణం పట్ల స్థానిక ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షురాలు హను మాండ్ల ఝాన్సీరెడ్డి ప్రగాఢ సానుభూతి తెలిపారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ లక్ష్మీపతి మరణం తీరనిలోటన్నారు. గ్రామంలో పార్టీలకతీతంగా పని చేసిన నాయకుడు లక్ష్మీపతి అని కొనియాడారు. చెరిపల్లి విజయ్కుమార్, మాచెర్ల పుల్లయ్య, నక్క నాగయ్య, బెల్లి దేవేందర్, మాచెర్ల సారయ్య, ఐలోని, పటూరి శ్రీనివాస్, మోలుగూరి యాకయ్య, సందర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# లంబాడీలను ఎస్టీ జాబితా నుండి తొలగించాలనడం రాజ్యాంగ వ్యతిరేకం



**చెన్నారావుపేట, సెప్టెంబర్ 3(జనం సాక్షి):** కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులుగా ఉంటూ లంబాడీలను ఎస్టీ జాబితా నుండి తొలగించాలనడం సోయం బాబురావు, ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావుల తీరు పై కాంగ్రెస్ పార్టీ స్పష్టమైన వైఖరి ప్రకటించాలని సేవాలాల్ సేన జిల్లా నాయకులు మూడు రమేష్ నాయక్ అన్నారు. గత 50 సంవత్సరాలుగా ఎస్టీ జాబితాలో ఉన్న లంబాడి గిరిజనులను ఎస్టీ జాబితా నుండి తొలగించాలని సోయం బాబురావు, తెల్లం వెంకట్రావు లు డిమాండ్ చేయడం రాజ్యాంగ వ్యతిరేకమని గతపార్లమెంటు, అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా బిజెపి పార్టీ పార్లమెంటు సభ్యుడిగా ఆనాడున్న సోయం బాబురావు ద్వారా లంబాడీలను ఎస్టీ జాబితా నుండి తొలగించాలని డిమాండ్ చేయిస్తూ గిరిజన తెగల్లో ఘర్షణ సృష్టించి లబ్ధి పొందిందన్నారు. కొంతమంది బిజెపి పార్లమెంటు సభ్యులతో సంతకాలు చేయించి ప్రధాని నరేంద్ర మోడీకి మెమొరాండం సమర్పించారని గుర్తు చేశారు. బిజెపి సహకారంతో సోయం బాబురావు లంబాడీలకు వ్యతిరేకంగా ఢిల్లీలో పెద్ద సభ నిర్వహించి రెచ్చగొట్టే ప్రసంగాలు చేశారని అన్నారు. అదే సోయం బాబురావు ఇప్పుడు కాంగ్రెస్ పార్టీలో చేరి అదే వైఖరిని అనుసరిస్తూ భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావుతో కలిసి లంబాడీలను ఎస్టీ జాబితా నుండి తొలగించాలని సుప్రీం కోర్టులో కేసు వేయడం ఆ పేరుతో విద్వేష ప్రసంగాలు చేస్తూ గిరిజన తెగల్లో ఘర్షణ సృష్టిస్తునా న్నరని ఆరోపించారు. వీరు వ్యక్తిగతంగా చేస్తున్నారా.. లేక కాంగ్రెస్ పార్టీ విధానమా... అని కాంగ్రెస్ పార్టీ వెంటనే స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. గతంలో కూడా అనేకసార్లు సుప్రీంకోర్టు, హైకోర్టుల్లో కేసులు వేసి ఆధారాలు లేకపోవడంతో కేసును కొట్టివేశారని గుర్తుచేశారు. ఓటు బ్యాంకు రాజకీయాల కొరకు పాకులాడే బిజెపి, కాంగ్రెస్ పార్టీల మాయలో గిరిజనులు పడోద్దని ఆయన విజ్ఞప్తి చేశారు.

# భక్తుల విశ్వాసాన్ని రాజకీయాలతో ముడిపెట్టద్దు

## ఏబీఏపీ అధ్యక్ష,ప్రధాన కర్యదర్శి అయ్యప్పదాసు,బేతి తిరుమలరావు



**శ్రీరాంపూర్(జనంసాక్షి):** శభరిమల అయ్యప్ప స్వామి దేవాలయం నిర్వహణలో,వేడుకల ఏర్పాట్లలో రాజకీయ జోక్యాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని,అయ్యప్ప స్వామిపై భక్తుల విశ్వాసాన్ని రాజకీయాలతో ముడిపెట్టద్దని అఖిల భారతీయ అయ్యప్ప ధర్మప్రచార సభ(ఏబీఏపీ)జాతీయ అధ్యక్షుడు అయ్యప్ప దాసు,ప్రధాన కార్యదర్శి బేతి తిరుమలరావులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.వారు మాట్లాడుతూ 2018 సుప్రీంకోర్టు తీర్పు తర్వాత, శబరిమల సంబంధిత కార్యకలాపాలన్నీ అనవసరమైన రాజకీయ జోక్యంతో కొనసాగుతున్నాయని,ఈ చర్య ప్రపంచవ్యాప్తంగా ఉన్న అయ్యప్ప స్వామి సమాజాన్ని,భక్తులను నిజంగా ఆందోళనకు గురిచేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు.కేరళ ప్రభుత్వం,ట్రావన్ కోర్ దేవస్వం బోర్డు ఆద్వర్యంలో గ్లోబల్ అయ్యప్ప స్వాముల సంగమం నిర్వహించాలని నిర్ణయించడాన్ని తాము స్వాగతిస్తున్నామని,ట్రావెన్ కోర్ దేవస్వం బోర్డు 75వ వార్షికోత్సవ వేడుకల విజయవంతానికి తమ ఏబీఏపీ కృషి చేస్తుందని చెప్పారు.ఈ నిర్ణయం భక్త సమాజాన్ని అందరినీ ఒకచోట చేర్చగలదని,భక్తుల అభిప్రాయాలను,ఫిర్యాదులను వినడానికి అనేక ఆకాంక్షలను నెరవేర్చడానికి ఒక వేదికగా మారుతుందని అభిప్రాయ పడుతున్నా మన్నారు. అయ్యప్ప స్వామి దేవాలయం అభివృద్ధికి, భక్తుల కు సౌకర్యాలు కల్పణకు ట్రావెన్ కోర్ దేవస్వం ట్రస్ట్ బోర్డుకు వచ్చిన మంచి ఆలోచన వచ్చిన ప్పుడు దాన్ని అమలు చేయడానికి అయ్య ప్ప స్వామి సేవా సంస్థలకు,ఆధ్యాత్మిక సంస్థలతో ట్రస్ట్ వాటాదారులతో చర్చించాల్సి ఉండాల్సి ఉంద న్నారు. ప్రభుత్వం,దేవస్వం బోర్డు ఎకప క్షంగా నిర్ణయాలు తీసుకోరాద న్నారు. అయ్యప్ప స్వామి సేవా సంస్థల బాగసా వ్యములు( వాటాదారుల) ప్రమేయం లేకుండా రాజకీయ జోక్యంతో ప్రభుత్వం,ట్రావెన్కోర్ దేవస్వం బోర్డు 1000 మంది సభ్యులతో కూడిన వేడుకల నిర్వాహక కమిటి వేసిందన్నారు.రాజకీయ జోక్యంతో అయ్యప్ప స్వాముల సంగమం, దేవస్వం బోర్డు 75వ వార్షికోత్సవాలు నిర్వాహణను భక్తులతో కాకుండా రాజీయ సమావేశంలా నిర్వహించాలను కోవడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నా మన్నారు.ఇది కోట్లాది మంది గురిచేస్తోందని పేర్కొన్నారు.అఖిల భారతీయ అయ్యప్ప ధర్మప్రచార సభ (ఏబీఏపీ) విజ్ఞప్తిపై ప్రభుత్వం,దేవస్వం బోర్డు నుండి కొంత సానుకూల ఫలితం ఉంటుందని ఆశిస్తున్నట్లు పేర్కొన్నారు.

# బస్సులు మార్కెట్ వచ్చేలా చూడాలని వినతి



**బెల్లంపల్లి, సెప్టెంబర్ 3, (జనం సాక్షి)**ఆర్టీసీ బస్సులు మార్కెట్ నుంచి ఆసిఫాబాద్, కాగజ్ నగర్ వెళ్లేలా చూడాలని కోరుతూ బుధవారం డీసీసీ ఓసీబీ కో చైర్మన్ బండి లక్ష్మణ్ యాదవ్ బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ కు వినతిపత్రాన్ని అందజే శారు. లహరి, రాజధాని బస్సులు బైపాస్ నుంచి వెళ్లడంతో ప్రయాణి కులు ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. దీనికి స్పందించిన ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంటనే ఆర్టీసీ డిపో మేనేజర్ తో మాట్లాడి లహరి, రాజధాని బస్సులు పట్టణం లోపలి నుంచే వెళ్లేలా చర్యలు తీసుకోవాలని కోరారు. దీనికి సానుకూలంగా స్పందించిన డిపో మేనేజర్ పట్టణంలోని మున్సిపల్ మైదానం వద్ద ఉన్న పెద్ద చెట్ల కొమ్మలు బస్సు ఏసీకి తగులుతున్నాయని, అట్టి చెట్ల కొమ్మలు తొలగించిన తర్వాత బస్సులను పట్టణం లోపలి నుంచి నడిపిస్తామని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మున్సిపల్ కమిషనర్ తో మాట్లాడి చెట్ల కొమ్మలు తొలగించి లహరి, రాజధాని బస్సులు వచ్చేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రెండు మూడు రోజుల్లో చెట్ల కొమ్మలు తొలగిస్తామని మున్సిపల్ కమిషనర్ సమాధానం ఇచ్చారు. సమస్య పరిష్కారానికి నడుం బిగించిన ఎమ్మెల్యే గడ్డం వినోద్ కు పట్టణ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

# యూరియా రైతులకు సరిపడే విధంగా అందరికీ అందుతుంది

## సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్

మహాముత్తారం,సెప్టెంబర్ 3. ( జనం సాక్షి) యూరియా రైతులకు భూమిని చూసి అందరికీ సరిపడే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్ సంబంధిత అధికారులకు సూచించారు.బుధవారం మండలంలోని పిఎ సి ఎస్ మరియు బీసీ బాయ్స్ హాస్టల్ , జెడ్పి హై స్కూల్ లను తనిఖీ చేశారు.మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం వద్ద జరుగుతున్న యూరియా విక్రయాలను తనిఖీ చేసి రైతులకు ఇష్టం వచ్చిన రీతిగా ఇయ్యకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ప్రాథమిక వ్యవసాయ సంఘం అధికారులకు మరియు వ్యవసాయ అధికారులకు సూచించారు .సాంప్రదాయ యూరియాకు బదులుగా కొత్త టెక్నాలజీతో వచ్చిన నానో యూరియా వాడడం ఎంతో ప్రయోజనం ప్రయోజనకరం అని తెలిపారు. అనంతరం బీసీ హాస్టల్లో తనిఖీ చేసి రిపోర్టు పంపించాలని తాసిల్దార్ శ్రీనివాస్ కు సూచించారు. విద్యార్థులకు మధ్యాహ్న భోజనంలో ఎలాంటి చిన్న రిమార్కు ఉన్న అధికారుల పైన కఠినమైన చర్యలు ఉంటాయని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో తాసిల్దార్ శ్రీనివాస్ వ్యవసాయ అధికారి అనూష వ్యవసాయ విస్తరణ అధికారి శివకృష్ణ పిఎసిఎస్ సీఈవో శ్రీధర్ సిబ్బంది పాల్గొన్నారు.

# మద్యం టెండర్లో గౌడులకు 25 శాతం వాటా ఇవ్వాలి



**నర్సంపేట సెప్టెంబర్ 3 (జనంసాక్షి):** కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం మద్యం టెండర్లలో గౌడ కులస్తులకు 25 శాతం వాటా ఇవ్వాలని గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ డిమాండ్ చేశారు.పట్టణంలో బుదవారం మోకుదెబ్బ జిల్లా కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్బంగా రమేష్ గౌడ్ మాట్లాడుతూ గత ప్రభుత్వం గౌడ కులస్తులకు మద్యం దుఖాణాలలో 15 శాతంకెటాయించడం జరిగింద న్నారు. కామారెడ్డి లో జరిగిన సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మేనిపెస్టోలో గౌడ కులస్తులకు మద్యం దుఃఖణాల కేటాయింపులో 25 శాతం ఇస్తామని వాగ్దానం చేసిందన్నారు.కామారెడ్డి డిక్లరేషన్లో గౌడ్స్ కు ఇచ్చిన హామీని కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చాలన్నారు. కామారెడ్డి లో కాంగ్రెస్ ఇచ్చిన ప్రకారంగా 25 శాతం వాటా డిక్లరేషన్ విస్మరించడం సరికాదన్నారు.మద్యం టెండర్లలో 3 లక్ష లు కాకుండా 2 లక్షలు కుదించాలని, బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ బిల్లు ఆమోదించాలన్నారు. రెండేళ్లుగా తాటి చెట్ల పైనుంచి పడి చనిపోయిన, గాయప డిన 7 వందల మంది గీత కార్మికులకు పెండింగ్ లో 7 కోట్ల రూపా యల ఎక్స్ గ్రేషియా వెంటనే చెల్లించాలని, జనగామ జిల్లా కు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పేరు పెట్టాలని, 50 సంహత్సరాలు నిండిన ప్రతి గీత కార్మికుడికి పింఛన్ మంజూరు చేయాలని రమేష్ గౌడ్ డిమాండ్ చేశారు. మోకు దెబ్బ జిల్లా ప్రచా ర కార్యదర్శి గా శ్యామ్ సుందర్ గౌడ్ దుగ్గొండి మండలం లక్ష్మిపురం గ్రామా నికి చెందిన బొమ్మగాని శ్యామ్ సుందర్ గౌడ్ ను మోకుదెబ్బ హన్మకొండ జిల్లా ప్రచార కార్యదర్శిగా నియమించినట్లు మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అన ంతుల రమేష్ గౌడ్ తెలిపారు. రెండేళ్లుగా శ్యామ్ కుమార్ గౌడ్ గౌడ కుల స్తుల కు చేస్తున్న సేవలను గుర్తించి ఈ పదవిలో నియమించినట్లు రమేష్ గౌడ్ తెలి పారు. ఈ కార్యక్రమంలో మోకుదెబ్బ రాష్ట్ర కార్యదర్శి మద్దెల సాంబయ్య గౌడ్, వరంగల్ జిల్లాల అధ్యక్షులు తోటకూరి రాందాస్ గౌడ్, జిల్లా సలహా దారులు రామగోని సుధాకర్ గౌడ్,జిల్లా కార్యదర్శి బోడిగే మల్లేశంగౌడ్, పాల్గొన్నారు.

# ఈ నెల 7న ఆలయం మూసివేత

**మంగపేట సెప్టెంబర్ 03(జనంసాక్షి):** చంద్రగ్రహణం ఆదివారం రోజు మధ్యాహ్నం 12 గంటలకు గ్రహణం సంభవించు సందర్భంగా మల్లూ రు శ్రీ హేమాచల లక్ష్మీనరసింహస్వామి ఆలయాన్ని, ఆలయ ప్రాంగణ ంలో గల ఉప ఆలయాలను గ్రహణం వీడే వరకు తాత్కాలికంగా మూస వేస్తున్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి రెవెల్లి మహేష్, ఆలయ ప్రధాన అర్చకులు ముక్కామల రాజశేఖర్ శర్మలు ఒక ప్రకటనలో తెలిపారు. అనంతరం స్వామివారి ఆలయ, ఉప ఆలయాల తలుపులు సోమవారం గ్రహణము కాలము విడిచిన అనంతరం సంప్రోక్షణ కార్యక్ర మాలను నిర్వహించి భక్తులకు స్వామివారి దర్శనమును యధావిధిగా కల్పించడం జరుగుతుందని ఆలయ కార్యనిర్వహణాధికారి మహేష్, ఆలయ ప్రధాన అర్చకులు ముక్కామల రాజశేఖర్ శర్మలు తెలిపారు.

# ఫ్రోబెల్ మోడల్ పాఠశాలలో పూర్వ విద్యార్థినికి ఘన సన్మానం



**గణపురం, సెప్టెంబర్ 03(జనంసాక్షి):** గణపురం మండల కేంద్రంలోని ఫ్రోబెల్ మోడల్ పాఠశాలలో విద్యను అభ్యసించిన రామచందర్ కుమార్తె బానోతు చందన ఎమ్మెస్ ఆర్తో సర్జన్ గా ఎంజీఎం వరంగల్ లో హెూం సర్జన్ గా విధులు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా బుధవారం పాఠ శాలలో డాక్టర్ చందను పాఠశాల యాజమాన్యం శాలువాతో సత్కరించి మెమెంటో అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠ శాల కరస్పాండెంట్ ల్యాదల్ల కృష్ణ గౌడ్, ప్రిన్సిపల్ పబ్బ శంకర్ గౌడ్, ల్యాదల్ల యాదగిరి గౌడ్, సుంకరి జగన్ రెడ్డి తదితర పాఠశాల ఉపాధ్యా య బృందం పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో యూత్ కాంగ్రెస్‌కు ప్రాధాన్యమివ్వాలి

- నియోజకవర్గ అధ్యక్షుడు తుమ్మల పెల్లి సందీప్




**నర్సంపేట సెప్టెంబర్ 3 (జనంసాక్షి):** రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో యువజన కాంగ్రెస్ నాయ కులకు 20% శాతం సీట్లు కేటాయించి అధిక ప్రాధాన్యమివ్వాలని తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రె స్ అధ్యక్షుడు జెక్కిడి శివ చరణ్ రెడ్డి ఆదేశాల మేరకు బుధవారం నర్సంపేట నియోజకవర్గ శాస నసభ్యులు పెద్దలు దొంతి మాధవరెడ్డి హన్మకొం డలోని వారి సగృహంలో కలిసి వినతి పత్రాన్ని అం దించిన నర్సంపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు తుమ్మలపెల్లి సందీప్ , వరంగల్ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కొరవి పరమేష్ ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు తుమ్మల పెల్లి సందీప్ మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నిక ల్లో యూత్ కాంగ్రెస్‌కు 20% శాతం సీట్లు ఇవ్వాల ని కోరడం జరిగిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఏ నిర్ణయం తీసుకున్న నేను తప్పక అమ లు చేస్తామని అన్నారు, యూత్ కాంగ్రెస్ తోనే కాంగ్రెస్ పార్టీకి, దేశానికి బంగారు భవిష్యత్ అని కొనియాడారు, యువత కష్టపడి పని చేయాలని పిలుపునిచ్చారు కష్టపడి పని చేసే ప్రతి యూత్ కాంగ్రెస్ కార్యకర్తకు కాంగ్రెస్ పార్టీలోనే అధిక ప్రా ధాన్యత ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్ర మం లో తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ జాయింట్ సెక్రెటరీ మోడెం ఎల్లా గౌడ్, నల్లబెల్లి మం డల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పురుషోత్తం సురేష్, నర్సంపేట మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బొంత రంజిత్, నర్సంపేట పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎస్కె షఫిక్, దుగ్గొండి మండల యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు పాల్గొన్నారు.

# విద్యార్థులు పదిలో ఉత్తమ ఫలితాలు సాధించేలా కృషి చేయాలి..డిఇఓ భోజన్న



**నిర్మల్ బ్యూరో, సెప్టెంబర్03,(జనంసాక్షి):** పదిలో ఉత్తమ ఫలితాలు సాదించేందుకు ఇప్పటి నుంచే ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా విద్యా శాఖ అధికారి భోజన్న సూచించారు. బుధవారం నిర్మల్ అర్బన్ లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఈద్గావ్ ను సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన పాఠశాల పరిసరాలను పరిశీలించారు. పదవ తరగతి విద్యా ర్థులను కలిసి వారికి మార్గదర్శనం చేశారు. పదవ తరగతి విద్యార్థులు ప్రత్యేక ప్రణాళికను రూపొందించుకొని, సమయసారిని ప్రకారం చదువు కోవాలని, కఠినమైన అంశాలపై ఉపాధ్యాయుల సూచ నలు సలహాలు తీసుకొని, ఎక్కువగా అభ్యాసం చేసి ఫలితాల్లో ముందం జలో ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానో పాధ్యాయు రాలు నీరజ రా ణి, ఉపాధ్యాయులు , విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధా నోపాధ్యాయురాలు నీరజ రాణి, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.జిత్, నర్సంపేట పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎస్కె షఫిక్, దుగ్గొండి మండల యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు నరిగె ప్రవీణ్, శ్రీకాంత్, ఇస్మాయిల్, పాల్గొన్నారు.

# కాకతీయుల నిర్మాణాలు అద్భుతం

- శిల్ప సంపదను భావితరాలకు అందేలా చూడాలి
- సాన్‌ఫ్రాన్సిస్కోలోని భారత కాన్సుల్ ఐఎఫ్ఎస్ బృందం
- జిల్లా కలెక్టర్ తో కలిసి కోటగుళ్ల సందర్శన



**గణపురం, సెప్టెంబర్ 03 (జనంసాక్షి):** కాకతీయుల నిర్మా ణాలు ఎంతో అద్భుతమని భార త విదేశాంగ శాఖకు చెందిన సాన్‌ఫ్రాన్సిస్కోలోని భారత కాన్సుల్ జనరల్ శ్రీకర్ కె రెడ్డి, ఐఎఫ్ఎస్, బ్రూనై భారత హై కమిషనర్ రాము అబ్బగాని, ఐ ఎఫ్ఎస్ ఉన్నతాధికారులు అన్నా రు. బుధవారం కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ ను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా కోటగుళ్లు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారికి పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం గణపతి, నందీశ్వర, గణపేశ్వర, పూజలను శాస్త్రోక్తంగా నిర్వహిం చారు. పూజా కార్యక్రమాల అనంతరం సీనియర్ జర్నలిస్ట్ తాళ్లపల్లి యాదగిరి గౌడ్ అధికా రుల బృందానికి ఆలయ విశిష్టతను వివరించారు. ఆలయ ప్రాంగణంలో ఉన్న శివ ద్వారా పాలక విగ్రహాలను చూసి ఫోటోలు వీడియోలు చిత్రీకరించుకున్నారు. పూజా కార్యక్ర మాల అనంతరం అర్చకులు నాగరాజు అధికారుల బృందాన్ని శాలువాలు పూలమాలతో ఘనంగా సన్మానించి ఆశీర్వ చనాలు తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో వెంట గణపరం తహసిల్దార్ మధురకవి సత్యనారాయణ స్వామి ,ఎంపీడీవో ఎల్‌భాస్కర్, ఆర్ ఐ చెక్క దేవేందర్ ఉన్నారు.

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన డిసిసి అధ్యక్షులు శ్రీ హరిరావు



**సారంగాపూర్,ఆగస్టు3(జనంసాక్షి):** సారంగాపూర్ మండల కేం ద్రానికి చెందిన తెలంగాణ ధూంధాం కళాకారుడు దరువు భోజ న్న తండ్రి టేకులపల్లి పెద్దన్న కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో మృతిచెందారు. ఈ విషయం తెలుసుకున్న నిర్మల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ డిసిసి అధ్యక్షులు కూచడి శ్రీహరీ రావు బుధవారం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ప్రగాఢ సానుభూతి తెలి పి కుటుంబనికి అండగా ఉంటామని అన్నారు. వారితో పాటు కాంగ్రెస్ మండల అధ్యక్షులు బొల్లోజి నరసయ్య, మాజీ సర్పంచ్ నరసారెడ్డి, నారాయణరెడ్డి, ఒలత్రి నారాయణరెడ్డి, ఉన్నారు.

# పార్కు కాదు.. ఇది పైకప్పు



**ఖానాపూర్ సెప్టెంబర్ 03 (జనంసాక్షి):** ఈ మొక్కలు చూస్తుంటే పార్కును తలపిస్తున్నాయి. ఇది పా ర్కు అనుకుంటే పొరపాటే మరి. తహసిల్ కార్యాలయం పై కప్పు పై వెలసిన మొక్కల స మూ హమే ఈ చిత్రం.

# ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసిన ఎస్సై



**ఖానాపూర్ సెప్టెంబర్ 03 (జనంసాక్షి):** ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్ ను ఖానాపూర్ రెండవ ఎస్సైగా బాధ్యతలు తీసుకున్న జ్యోతి మని బుధవారం మర్యాద పూర్వకంగా కలి శారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు ఆమె పుష్పగుచ్ఛం అందజేశారు. గణేష్ ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో జరుపుకునే విధం గా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు.

## అర్జీలను స్వీకరించిన ఎమ్మెల్యే



**ఖానాపూర్ సెప్టెంబర్ 03 (జనంసాక్షి):** నియోజకవర్గ కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో ప్రజల నుండి ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్ అర్జీలను స్వీకరించారు. బుధవారం క్యాంపు కార్యాలయంలో ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. క్యాంపు కార్యాలయంకు వచ్చిన బాధితులను వారి వారి సమస్యలను కూలంకుషంగా వివరాలు తెలుసుకొని వారికి సత్వరమే న్యాయం చేస్తామని భరోసా కల్పించారు. సమస్యలు ఏమైనా ఉంటే నేరుగా సంప్రదించి నివృత్తి చేసుకోవాలని సూచించారు. అలాగే దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు వారి అర్జీలకు సంబంధించిన శాఖలకు ఆ దరఖాస్తులపై నివేదించి పంపించారు.

## జిల్లా విద్యాధికారి కి శుభాకాంక్షలు తెలిపిన ప్రైవేట్ స్కూల్ యాజమాన్యం



**సారంగాపూర్,ఆగస్టు3(ఆగస్టు):** నిర్మల్ జిల్లా నూతన విద్యాధికారి పదవి బాధ్యతలు చేపట్టిన దర్శనం భోజన్న కి సారంగాపూర్ ప్రైవేట్ స్కూలు యాజమాన్యం ఉపాధ్యాయులు బుధవారం కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. గతంలో నిర్మల్ జిల్లాలో సూపరింటెంట్ గా జనగామ జిల్లాలో ఇంచార్జ్ విద్యాధికారిగా పనిచేశారు.బాధ్యతయుతంగా విద్యా అభివృద్ధికి కృషి చేస్తానని డీఈవో తెలిపారు.

## సామూహిక వివాహాల పోస్టర్ల విడుదల



**బెల్లంపల్లి, సెప్టెంబర్ 3, (జనంసాక్షి):** బెల్లంపల్లి పట్టణంలో బుధవారం తిలక్ గ్రౌండ్ వాకర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సామూహిక వివాహాల పోస్టర్లను విడుదల చేశారు. అక్టోబర్ 26న తిలక్ గ్రౌండ్ వాకర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉచిత సామూహిక వివాహ మహోత్సవం జరుపబడుతుందని, ఈసదావకాశాన్ని పట్టణంలోని యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అక్టోబర్ ఒకటి నుంచి రిజిస్ట్రేషన్ ప్రారంభం అని, ముందుగా రిజిస్ట్రేషన్ చేసుకున్న వారికే అవకాశం అన్నారు. ఈకార్యక్రమంలో తిలక్ గ్రౌండ్ వాకర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు రత్నం రాజన్న, రంగ రామన్న, కంటెవాడ నాగేష్ కుమార్, ఎలిగేటి నరసింహులు పాల్గొన్నారు.

## పంట నష్టం సర్వే



**బెల్లంపల్లి, సెప్టెంబర్ 3, (జనంసాక్షి):** బెల్లంపల్లి మండలంలో బుధవారం దుగ్నేపల్లి, రంగపేట, పెర్కపల్లి గ్రామాలలో మండల వ్యవసాయ అధికారి సుద్దాల ప్రేమ్ కుమార్, ఏఈఓ శ్రీను సర్వే చేశారు. బుదాఖుర్దు, బుదాకలాన్, కన్నాల గ్రామాలలో ఏఈఓ తిరుపతి అధిక వర్షాలకు దెబ్బ తిన్న పంటలను పరిశీలించి సర్వే చేశారు. గత వారం రోజు లుగా కురిస్తున్న అధిక వర్షాల కారణంగా దెబ్బతిన్న పత్తి, వరి పొలాలను సందర్శించారు. నష్టం శాతాన్ని అంచనా వేసి, నష్టపోయిన రైతుల వివరాలను ప్రభుత్వానికి నివేదిస్తా మని అన్నారు. ఇంకా ఎవరికైనా పంటలు నష్టం జరిగి, సర్వే జరగక పోతే వెంటనే సంబంధిత ఏఈఓను గాని, తనను గాని ఫోన్‌లో సంప్రదించి వివరాలు తెలపాలని ఏఓ ప్రేమ్ కుమార్ తెలిపారు.

# వాల్మీకిలను ఎస్టీ జాబితాలో చేర్చాలి

**కాసిపేట, సెప్టెంబర్ 3 (జనంసాక్షి):** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు వాల్మీకి బోయ కులస్తులను వెంటనే ఎస్టీలో జాబితాలో చేర్చి, కార్పోరేషన్ ఏర్పాటు చేయాలని తెలంగాణ రాష్ట్ర వాల్మీకి బోయ ఎస్టీ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు గొంది వెంకటరమణ డిమాండ్ చేశారు. బుధవారం కాసి పేట మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్ భవన్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో గొంది వెంకటరమణ మాట్లాడుతూ, వాల్మీకి బోయలను గత ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోలో పెట్టి వాల్మీకి కులస్తులను ఎస్టీ జాబి తాలో చేరుస్తామని హామీ ఇచ్చారని ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు కావస్తున్న, అసెంబ్లీ సమావేశంలో ఈ విషయ మై ప్రతిపాదన చేస్తారని ఆరు లక్షల వాల్మీకిలు ఆశిం చడం జరిగిందన్నారు. గత ప్రభుత్వం అప్పటి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ వాల్మీకిలకు అనుకూలంగా చెల్లప్ప కమీషన్ ను ఏర్పాటు చేసి స్థితి గతులను అధ్యాయనం చేసి అసెంబ్లీలో బిల్లు కూడా తీర్మాణం చేయడం జరిగిం దని, కాని ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో ఉండే మంత్రి, ఉమ్మడి ఆదిలాబాద్ లో ప్రభుత్వ విప్ దానిని కుట్ర పూరితంగా చెల్లప్ప కమీషన్కు విరుద్ధంగా మాలి కులస్తులను చేర్చి ఆ కులస్తులనే వాల్మీకి కులస్తులని మోసం చేశారన్నారు. వాల్మీకి స్థితి గతులపై సీఎం రేవంత్ రెడ్డికి పూర్తి అవగాహన ఉందని, కులస్తులను ఎస్టీ జాబితాలో చేర్పిస్తామని హామీ ఇచ్చా రని, మ్యానిఫెస్టోలో కూడా పెట్టారన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడి వాల్మీకి కులస్తులను ఎస్టీ జాబి తాలో చేర్చేం దుకు కృషి చేయాలన్నారు. అన్ని కులస్తులకు కార్పోరేషన్లు చేసి ఆర్థిన వనరులు ఏర్పాటు చేశార ని, కాని వాల్మీకిలకు ఏమీ లేవ న్నారు. వాల్మీకిలకు ఫెడరేషన్ లేదని, ఏపీలో కార్పోరేషన్ ఉంద ని, తెలంగాణలో వాల్మీకి ఫెడరేషన్ ఏర్పాటు ఆర్థికంగా అన్నిరకా లుగా వెనుక బడి ఉన్న వాల్మీకిలకు రూ. 1000 కో ట్లు కేటా యించాలన్నారు. కుల వృత్తి లేని దీని స్థితిలో ఉన్న వాల్మీకిల అభివృద్ధికి దోహదపడాలని కోరారు. వెంటనే ఎస్టీ జాబితాలో చేర్చి కార్పోరేషన్ ఏర్పాటు చేయాలని కోరారు . ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.



# బండి సంజయ్ తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలి

- కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ కర్రీ నాగేంద్రబాబు

**మంగపేట సెప్టెంబర్ 03(జనంసాక్షి):** ఒక ఆదివాసి సామాజిక వర్గానికి నుండి వచ్చి ఒక ఆదివాసి మహిళా రాష్ట్ర మంత్రిగా ప్రజలకు సేవ చేస్తున్న ఆదివాసి మహిళ మంత్రి సీతక్క పై వ్యక్తిగతంగా దూషిస్తూ అనుచిత వ్యాఖ్యలు చేసిన బిజెపి కేంద్ర హోంశాఖ సహాయక మంత్రి బండి సంజయ్ తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ కర్రీ నాగేంద్రబాబు మండిపడ్డారు. బుధవారం నాగేంద్రబాబు స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఏర్పాటు జరిగిన తర్వాత అన్ని కులాలకు న్యాయం చేసి ఆదివాసి మహిళకు రాష్ట్ర మంత్రివర్గంలో గిరిజనశాఖ మహిళ మంత్రిగా సీతక్కకు అవకాశం రావడం పట్ల బీజేపీ కేంద్ర హోంశాఖ సహాయక మంత్రి బండి సంజయ్ అభ్యంతరకర వ్యాఖ్యలు చేస్తూ రాష్ట్ర క్యాబినెట్లో మావోయిస్టులకు అవకాశం కల్పించారు అని వారు ఇష్టానుసారంగా మాట్లాడడాన్ని తీవ్రంగా ఖండిస్తు న్నామని నాగేంద్రబాబు తెలిపారు.

బండి సంజయ్ ఒక బాధ్యత గల పదవిలో ఉండి ఇలా అభ్యంతరకర వ్యాఖ్యలు చేయడం సరైనది కాదని వారు వెంటనే తన మాటలను వెనక్కి తీసుకో వాలని నాగేంద్రబాబు డిమాండ్ చేశారు.



# ఖాదర్ పేట కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడిగా గూడ మహేందర్

- వర్కింగ్ ప్రెసిడెంట్ గా పెంతల రాజు... నియామకం
- కాంగ్రెస్ మండల అధ్యక్షులు సిద్దన రమేష్

**చెన్నారావుపేట, సెప్టెంబర్ 3 (జనంసాక్షి):** ఖాదర్ పేట కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడిగా రెండవసారి గూడ మహేందర్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు కాంగ్రెస్ మండల అధ్యక్షులు సిద్దన రమేష్ తెలిపారు. మండలంలోని ఖాదర్ పేట గ్రామంలో బుధవారం నూతన కాంగ్రెస్ గ్రామ కమిటీని ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. చెన్నారావుపేట మండలంలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేసే విధంగా ప్రతి కార్యకర్త పని చేయాలని సూచించారు.ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు ఖాదర్ పేట గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడిగా గూడ మహేందర్, ప్రధాన కార్యదర్శిగా దామెరుప్పుల రాజు, ఉపాధ్యాక్షులుగా కూస కుమార్, సాయిబాబ, కార్యదర్శిగా కేషపాక మల్లయ్య, కోశాధికారిగా గుంటి రాజశేఖర్, యువజన కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడి గా కూస కర్నాకర్, ప్రధాన కార్యదర్శిగా లక్కర్స్ రఘులను ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మొగిలి వెంకట్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మందయాకయ్య గౌడ్, మాజీ ఎంపీపీ కేతిడి వీరా రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ తప్పెట రమేష్, మండల ఉపాధ్యక్షులు ఈర్య నాయక్, చెవ్వ వెంకన్న, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు బండి హరీష్, మైనారిటీ సెల్ మండల అధ్యక్షులు అమీరొద్దీన్, మార్కెట్ డైరెక్టర్ కుమార స్వామి, ఎస్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు భూక్య భాస్కర్, శంకరం తండా గ్రామ అధ్యక్షులు హనుమా నాయక్, నాయకులు చిప్ప లక్ష్మణ్, కూస రాజయ్య, కూస వెంక ట్ రెడ్డి, ఉప్పుల దేవేందర్, కుండె కుమారస్వామి, చాపల మధుకర్, కూస సుదర్శన్, పెండ్లి రాజేందర్, నిలిగొండ సూరయ్య, గూడ రవీందర్, గూడ రాజు, గూడ రవి, కర్నూరి రాజ్ కుమార్, రాజు, చింతం సతీష్, కొత్తపెల్లి వెంకటేష్, అరిగెల రాజేష్, అరిగెల రాజు, కుమారస్వామి, కూస రాజు, చెవ్వ యాదగిరి, మల్లయ్య, శీను, కూస రామ్ కుమార్, రాజశేఖర్, కూస రవి, పెండ్లి మల్లయ్య, ఐలయ్య, సకినాల వేణు, శ్రీనివాస్, మేడిద అశోక్, ప్రశాంత్, పాల్గొన్నారు.



## జాతీయస్థాయి కిక్ బాక్సింగ్ లో పథకాలు సాధించిన భూపాలపల్లి వాసులు



**భూపాలపల్లి, సెప్టెంబర్ 3 (జనంసాక్షి):** జాతీయ స్థాయి కిక్ బాక్సింగ్ పోటీలలో జయ శంకర్ భూపాలపల్లి జిల్లాకు పతకాలు, అభినందించిన కిక్ బాక్సింగ్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు రామాంజనేయులు, కార్యద ర్శి మహిపాల్ ఆగస్ట్ 27 నుండి 31వ తేది వరకు చెన్నైలో జరిగిన జాతీయ స్థాయి కిక్ బాక్సింగ్ పోటీలలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా విద్యార్థులు తెలంగాణా రాష్ట్రం తరుపున పాల్గొని పతకాలు సాధించినట్లు సీనియర్ మాస్టర్, కిక్ బాక్సింగ్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి మాదాసి శ్రీనివాస్ కోచ్ గోసిక అశోక్ లు బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాయింట్ ఫైటింగ్ ఎంగెస్ట్ కేటగిరీ 28 వెయిట్ విభాగంలో మాదాసి విధిష దేవి కాంస్య పతకం, కిక్ లైట్ ఫైటింగ్ ఎంగెస్ట్ 28 వెయిట్ విభాగంలో తాడబోయిన హరిణి కాంస్య పతకం సాధించాడు తెలియజేశారు.

## అది కర్మయోగి పథకాన్ని గిరిజనుల చెంతకు చేర్చాలి



**నెరడిగొండ సెప్టెంబర్3(జనంసాక్షి):** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలను ప్రతి గిరిజన కుటుంబానికి చేరేలా కృషి చేయాలని ఎంపీడీఓ శేఖర్ అన్నారు.బుధవారం రోజున మండల కేంద్రంలోని రైతు వేదికలో మండల ఉద్యోగులతో శిక్షణ కార్యక్రమాని నిర్వ హించారు.ఈ సందర్భంగా మండల నోడల్ అధికారి శేఖర్ మాట్లాడుతూ అది కర్మ యోగి అభియాన్ జన జాతీయ గ్రామ ఉత్కృష్ట అబయన్ లో భాగంగా శిక్షణ పొందిన ప్రతిఒక్కరు నిబద్ధతతో విధులు నిర్వహిస్తు మారుమూల గ్రామ గిరిజనుల ఆచారాలు జీవనశైలి విభిన్నంగా ఉంటాయి, వారి సమస్యలు తెలుసుకొనేందుకు క్షేత్రస్థాయిలో పర్యటించి, గ్రామ సభలు ఏర్పాటు చేసి విద్య వైద్య వ్యవసాయం తాగునీరు పశుపెంప కం జీవితభిమా వివిధ యాక్టివిటీ ప్రాజెక్టు ద్వారా అవగాహనాని కల్పించాలని సూచి ంచారు.ఈ కార్యక్రమంలో విద్యా అటవీశాఖ పంచాయతీ రాజ్ ఆరోగ్య శాఖ ఐసీడీఎస్ మిషన్ భగీరథ ఐకెపి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ తప్పుడు ప్రచారం మానుకోవాలి

**పర్వతగిరి సెప్టెంబర్ 3 (జనంసాక్షి):** రేవంత్ రెడ్డి ప్రభుత్వం సిబిఐకి అప్పగిస్తే.. హైకోర్టు స్టే చెంప పెట్టు లా ఉంది 6 గ్యారంటీలను అమలు చేయడం చేతగాకే డైవర్షన్ పాలిటిక్స్ కాంగ్రెస్ ప్రభుత్వ రెండు సంవత్సరాల పరిపాలనలో అన్నిటిలో ఫెయిల్ కెసిఆర్ తో పెట్టుకుంటే అగ్గితో ఆజ్యం పెట్టుకున్నట్టే రైతుల పొలాలు ఎర్రబాడుతుంటే కనీసం వారి యూరియా అందించలే ని అసమర్థత కాంగ్రెస్ ప్రభుత్వం భారత రాష్ట్ర సమితి కుటుంబ పార్టీ కాదని.. తెలంగాణ ప్రజల పార్టీ అని మరోసారి సాటి చెప్పిన కేసీఆర్ కి ధన్యవాదాలు పర్వతగిరి మాజీ ఎంపిటిసి మాడుగుల రాజు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయ కుట్ర లో భాగంగానే తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీ ఆర్ పై ఆరోపణలు సాగుతున్నాయని అన్నార రేవ ంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నాటినుండి కమిషన్ల పేరుతో కాలం కలపడం తప్ప సంక్షేమాన్ని గాలికి వదిలేసారని మండిపడ్డారు తెలంగాణ జల ప్రదాయని అయిన కాళేశ్వరం పై ఎలాంటి రిపోర్టు తీయడం చేతగాక ఎన్నికల పేరుతో మరో డ్రామా కు తెరలేపిన రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి తెలంగాణ ప్రజల చేతిలో ఓటమి తప్పదు తెలంగాణ ప్రాజెక్టుపై కాంగ్రెస్ ప్రభుత్వం వేసిన పియుష్ ఘోష్ కమిటీ కాస్త పిసిసి కమిటీల తయారయిందని ఎద్దేవా చేశారు కాళేశ్వ రం ప్రాజెక్టు ఒక అంతర్భాగమైన మేడిగడ్డలో రెండు పిల్లర్లు మాత్రమే కృంగిపోతే దాన్ని భూతద్దంలో చూపెట్టి మొత్తం కాళేశ్వరం ప్రాజెక్టు కొట్టుకుపో యింది అన్నట్టు చూపెడితే నేడు 10 లక్షల క్యూసెక్కుల నీటిని సైతం తట్టుకొని ఉన్నద ంటే దాని ప్రభావం తెలంగాణ ప్రజానీకానికి అర్థమయింది యూరియా అంధక రైతులు అరిగోస పడు తున్నారని పంటలు ఎర్ర భారీ దిగుబడు తగ్గే అవ కాశం ఉందని దీనికి రేవంత్ రెడ్డి ప్రభుత్వం బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు గత యాసంగి సీజ న్కు గాను సన్న వడ్లకు బోనస్ కాస్త బోగస్ మాటలే అయ్యాయని బేషరతుగా రైతులకు బోనస్ వెంటనే విడుదల చేయాలని అన్నారు భారీ వర్షాలతో ఇండ్లు మునిగిపోయి ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని కాపాడాలని వేడుకుంటే.. మన తెలం గాణ ప్రజల ప్రాణాలను పక్కనపెట్టి గాలి మోటార్ల లో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల కోసం ఇతర రాష్ట్రాల్లోకి తిప్పడం ఎంతవరకు సమ ంజసం అని అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక సంస్థలకు వెళ్లే ధైర్యం లేకనే బిసి డ్రామాను తెరలే ను పక్కనపెట్టి తక్షణ మే ప్రజలకు సంక్షేమ పథకాలు అందించాలని లేనియెడల తెలంగాణ ప్రజా నీకం చేతిలో కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన గుణ పాఠం చెబుతారని అన్నారు హామీలు అమలు చేయకుండ స్థానిక సంస్థలకు వెళితే కాంగ్రెస్ నాయకులను గ్రామాల్లో ప్రజలు తరిమి కొడతారని హెచ్చరించారు.

# అనారోగ్య కారణాలతో సింగరేణి కార్మికుడు మృతి

- శ్రద్ధాంజలి ఘటించిన తోటి కార్మికులు



**భూపాలపల్లి, సెప్టెంబర్ 3 (జనంసాక్షి):** అనారోగ్య కారణాలతో మృతి చెందిన సింగరేణి కార్మికుడు భూపాలపల్లి ఏరియా సింగరేణి కేటీకే 5 ఇంక్లైన్ గనినందు గత కొంతకాలంగా విధులు నిర్వహిస్తున్న ఏఐటీయూసీ మైన్ కమిటీ మెంబర్ కూరపాటి శ్రీనివాస్ మునిసి అనారోగ్య కారణాలతో ఆకస్మాత్తుగా మరణించారు. వారి మరణ వార్త తెలిసిన తోటి కార్మికులు వారి స్వగ్రామంలో అయినా కొత్తగూడెం ఏరియాలో గొల్లగూడెం అంత్యక్రియలు నిర్వహిస్తుండగా వారి కుటుంబానికి సింగరేణి కంపెనీ నుండి 5000 రూపాయలు వారి కుటుంబానికి ఆర్థిక సాయం కేటీకే 5, ఇంక్లైన్ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ గుర్తిం సంఘం ఫిట్ సెక్రెటరీ దోర్నాల తిరుపతి అందజేశారు. బుధ0వారం ఉదయం మొదటి షిఫ్ట్ లో గని మేనేజర్ అనుగ్రహ నారాయణ్ ఫిట్ సెక్రెటరీ తిరుపతి ఆధ్వర్యంలో శ్రీనివాస్ ఆత్మకు శాంతి చేకూర్చాలని శ్రద్ధాంజలి వహించారు. కార్మికులు అధికారులు సూపర్వైజర్లు వివిధ సంఘాల నాయకులు మౌనం పాటించి నరు ఈ సందర్భంగా తిరుపతి మాట్లాడుతూ శ్రీనివాస్ గారు అకాల మరణం వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి దేవుడుకి ధైర్యం చేకూర్చాలి అన్నారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘం నాయకులు గట్టు రాజు, వి మల్లికార్జునరావు, పి నారాయణమూర్తి, కే తిరుపతిరెడ్డి వి రాజేందర,కె శ్రీనివాసరావు, బెల్లం శ్రీను, జన్నరాజు, ఎండి హాసన్, బిక్షపతి, రాజేందర్, రాంచందర్, ఎండి సర్వర్ మియా, పాల్గొన్నారు.

## లేబర్ ఇన్సూరెన్స్ ప్రభుత్వ ఆధీనంలోనే నడవాలి

- కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కుడుదుల వెంకటేష్



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో (జనంసాక్షి):** లేబర్ ఇన్సూరెన్స్ ప్రభుత్వ ఆధీనంలోనే నడవాలని ఏఐటీయుసీ అనుబంధ సంస్థ అయిన భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కుడుదుల వెంకటేష్ అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాకేంద్రంలో బుధవారం ఆయన మాట్లాడుతూ లేబర్ ఇన్సురెన్స్ విషయంలో కార్మికులకు బాధ్యతాయుతంగా ఉండాలన్నారు. ముఖ్యంగా యాక్సిడెంటల్ డెత్ కు రూ.10లక్షలు, సహజ మరణానికి రూ.2లక్షలు వర్తించేలా అమలు చేయడం హర్షనీయమని, ఇది కార్మికుల కృషి ఫలితమేనని అన్నారు. అయితే ఇన్సూరెన్స్ ను ప్రైవేటు కు అప్పగించడం సరైంది కాదని, దీన్ని విరమించుకోవాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి నారమల్ల లక్ష్మిరాజం, మేస్త్రీల సంఘం నాయకులు బండ అంజిబాబు, పెయింటర్ల సంఘం నాయకులు కీర్తి రాజమౌళి, మంత్రి అజయ్, మేకల సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## సదర్మాట్ ను సందర్శించిన ఎమ్మెల్యే

**ఖానాపూర్ సెప్టెంబర్ 03 (జనంసాక్షి):** సదర్మాట్ ఆనకట్టను ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్ బుధవారం ఉదయం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయకట్టు రైతాంగం నీటిని సద్వినియోగం చేసుకొని పంటలను సస్యశ్యామలం చేసుకోవాలని సూచించారు. అలాగే వెంకటాపూర్, సుర్జాపూర్ ప్రాంతాలలో రైతులు మాట్లాడారు. పంట చేనులో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని ఎలాంటి నష్టం వాటిల్లినా సంబంధిత శాఖ అధికారులకు నివేదించాలని సూచించారు. ప్రభుత్వం నష్టపోయిన రైతులకు అండగా నిలుస్తుందని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు.

## గోపాల గిరి ,చెర్లపాలెం గ్రామాల్లో మహా అన్నదానం

**తొర్రూరు, సెప్టెంబర్ 03 (జనంసాక్షి):** తొర్రూరు మండలంలోని గోపాల గిరి ,చెర్లపాలెం గ్రామాల్లో బుధవారం గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మహా అన్నదాన కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు తొర్రూరు వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ అనుమాండ్ల తిరుపతి రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.గోపలగిరిలో జరిగిన అన్నదానంలో గ్రామస్తులు విస్తృతంగా పాల్గొన్నారు.అనంతరం చర్లపాలెం గ్రామానికి చేరుకున్న చైర్మన్‌కు మహిళలు మంగళహారతులతో ఘనస్వాగతం పలికారు. యువకులు డప్పులు మోగిస్తూ ఊరంతా ర్యాలీగా తీసుకెళ్లి గణపతి మండపానికి చేర్చారు.ఈ సందర్భంగా తిరుపతి రెడ్డి మాట్లాడుతూ దైవచింతనతోనే మనిషిలో మార్పు వస్తుంది. దైవం%-%ధర్మం నమ్మినవారు ఎప్పుడూ సన్మార్గంలో నడుస్తారు. గణపయ్య ఆశీస్సులతో పాలకుర్తి నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని కోరుకుంటున్నాను అని అన్నారు.కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సుంచు సంతోష్, మాజీ మండల అధ్యక్షుడు మెరుగు మల్లేశం , సీనియర్ నాయకులు అనుమాండ్ల నరేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ దేవరకొండ శ్రీనివాస్, చిట్టిమల్ల మహేష్, ఎద్దు మహేష్ యాదవ్, యనమాల రాకేష్, రవి, అంజయ్య, బుచ్చిరెడ్డి, హరికృష్ణ, మురళి, రామ్మోహన్ రెడ్డి, గజ్జి యాకయ్య, పులి గుజ్జ రామచంద్రు, సింగారపు యాకన్న తదితరులు పాల్గొన్నారు. మహిళలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## వరద ప్రభావిత ప్రాంతాలను పరిశీలించిన ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి.



**నిర్మల్ బ్యూరో, సెప్టెంబర్03 (జనంసాక్షి):** నర్సాపూర్ మండల కేంద్రంలో భారీ వర్షాలకు గ్రామంలో దేవుని చెరువుకు గండి పడి తెగిపోవడంతో బుధవారం నుంచి ఆ ప్రాంతాన్ని బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి పరిశీలించారు. చెరువు కట్ట మరమ్మత్తులు చేయాలని అధికారులకు సూచించారు. చెరువు దిగువ పంటపొలాలు ముంపుకు గురవడంతో వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించి పంట నష్టపోయిన రైతులకు పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే చెరువు కట్ట తెగిపోవడంతో గంగపుత్రులు సైతం నష్టపోయారని వారికి కూడా నష్ట పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నల్ల ఇంద్రకరణ్ రెడ్డి, నాయకులు శనిగరపు చిన్నయ్య, ముత్యం రెడ్డి, మండల అధ్యక్షులు నరేందర్, నాయకులు దత్తురాం, సుధాకర్, గంగారం, శ్రీకాంత్ రెడ్డి, ప్రవీణ్ పటేల్, మహిపాల్, సాయన్న, భోజన్న, తో పాటు మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జనహిత సేవా సమితి ఆధ్వర్యంలో అన్నదానం



**బెల్లంపల్లి, సెప్టెంబర్ 3, (జనంసాక్షి):** బెల్లంపల్లి పట్టణంలోని కాంటా చౌరస్తా పల్లెటూరి బస్టాండ్ వద్ద బుధవారం జనహిత సేవా సమితి ఆధ్వర్యంలో అన్నదానం చేపట్టారు. ఈసందర్భంగా జనహిత సేవా సమితి అధ్యక్షుడు ఆడెపు సతీష్ మాట్లాడుతూ అన్ని దానాల్లోకి అన్నదానం గొప్పదని, ఆకలితో ఉన్నవారి ఆకలి తీర్చడం సంతోషంగా ఉందని, దాతల సహకారంతో జనహిత అన్నపూర్ణ అన్నదాన కార్యక్రమం ఉగాది సందర్భంగా 2012 ఏప్రిల్ 13న ప్రారంబించామన్నారు. దాతల సహకారంతో ప్రతి బుధవారం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని అన్నారు. నేడు 357వసారి బెల్లంపల్లి పట్టణం సుభాష్ నగర్ కు చెందిన చిలుక రాంచందర్ 20వ వర్ధంతి సందర్భంగా ఆయన జ్ఞాపకార్థం ఆయన కుటుంబ సభ్యుల సహకారంతో యాచకులకు, నిరుపేదలు, కూలీలు, చిరువ్యాపారులు, బాటసారులకి ఒక పూట ఆకలి తీర్చేందుకు అన్నదాన కార్యక్రమం నిర్వహించామన్నారు. ఈ అన్నదాన కార్యక్రమం ద్వారా సుమారు 180 మందికి అన్నదానం చేశామన్నారు. ఈ జనహిత అన్నపూర్ణ అన్నదాన కార్యక్రమం విజయవంతం కోసం మరింత మంది దాతలు ముందుకు రావాలని, సహాయ సహకారాలు అందిస్తున్న దాతలందరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దాత కుటుంబ సభ్యులు, జనహిత సేవా సమితి ఉపాధ్యక్షుడు కందుల రాజన్న, కార్యవర్గ సభ్యులు బిమిని కనకయ్య, నిచ్చకోలా గురుస్వామి తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఎల్ఓసీ చెక్కు అందజేసిన డీసీసీ అధ్యక్షులు శ్రీహరి రావు



**నిర్మల్ బ్యూరో, సెప్టెంబర్03 (జనంసాక్షి):** నిర్మల్ జిల్లా కేంద్రంలోని బేస్తవారిపేట్ కాలనీకి చెందిన ఐశ్వర్య అనే బాలిక అనారోగ్యంతో బాధ పడుతూ నీమ్స్ ఆసుపత్రి లో చికిత్స పొందుతోంది. ఆమెకు ఆపరేషన్ నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి రూ.2.50 లక్షల ఎల్ఓసీ చెక్కును బాధితకుటుంబానికి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావు బుధవారం అందజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని అన్నారు. బాధిత కుటుంబ సభ్యులు శ్రీహరి రావుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంలో నిర్మల్ మునిసిపల్ కౌన్సిలర్ సైండ్ల శ్రీధర్, గంగోని భూరాజ్,వొద్నాల రాజేశ్వర్,గొల్లపల్లి శ్రీనివాస్ గౌడ్, అంబేకార్ ప్రసాద్, ఉన్నారు.

## డిజిటల్ అవకాశాలను విద్యార్థు లు సద్వినియోగం చేసుకోవాలి : ప్రిన్సిపల్ జన్నువిజయ్ కుమార్



**మహదేవపూర్ : సెప్టెంబర్ 3 (జనంసాక్షి) :** ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కెరియర్ గైడెన్స్ సెల్ ఆధ్వర్యంలో విద్యార్థులకు డీట్ (డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ తెలంగాణ) యాప్ పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించమని ప్రిన్సిపాల్ జన్ను విజయకుమార్ అన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ. రాబోవు కాలంలో ప్రభుత్వ ప్రైవేటు రంగాలలో ఉద్యోగ ఉపాధి అవకాశాలు డిజిటల్ ఎక్స్చేంజ్ ద్వారా మాత్రమే పొందే అవకాశం ఉన్నందున విద్యార్థులు తప్పనిసరిగా డిజిటల్ తో తమ పేరు నమోదు చేసుకోవాలని సూచించారు. అదేవిధంగా విద్యార్థులు కంప్యూటర్ స్పోకెన్ ఇంగ్లీష్ పై పట్టు సాధించాలని దేశకాల సమస్యల పట్ల సరి అయిన అవగాహన కలిగి ఉండాలని విద్యార్థులు స్థిరమైన జీవితాన్ని సరి అయిన ప్రణాళికతో పాటు కంప్యూటర్ పై సరియైన అవగాహన కలిగి ఉండాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమ నిర్వాహకులు డాక్టర్ ఈ మాధవి డాక్టర్ డి శ్రీనివాస్ .కళాశాల అధ్యాపకులు రమేష్ . టి రజిత సిహెచ్ రాజేందర్ కేమున్నయ్య వి పరిశురాములు జి రవీందర్. సల్లంరమ్య. డాక్టర్ రాజన్న. విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎంపీ ఈటలకు ఘన స్వాగతం



**పరకాల, సెప్టెంబర్ 3 (జనం సాక్షి):**భూపాలపల్లి జిల్లా కేంద్రంలో జరిగే బిఎమ్ఎస్ సమావేశానికి మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ పరకాల పై వెళ్తున్న క్రమంలో బుధవారం రోజున పట్టణంలోని స్థానిక అంబేద్కర్ కూడలిలో బిజెపి రాష్ట్ర నాయకులు డాక్టర్ పగడాల కాళీ ప్రసాదరావు ఆధ్వర్యంలో స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి పరకాల పట్టణ అధ్యక్షుడు గాజుల నిరంజన్, సంఘ పురుషోత్తం, పాలకుర్తి తిరుపతి, మిడిదొడ్డి నరేష్, బెజ్జంకి పూర్ణ చారి, ఎర్రం రామన్న ,భవిశెట్టి శ్రీనివాస్, మారేడుగొండ భాస్కరాచారి, నారాయణదాసు, ధార్న సునీల్, ముత్యాల దేవేందర్, పచ్చిక శంతన్ రెడ్డి, ఆకుల శ్రీధర్, పాలకుర్తి ప్రతాప్, మరాటి నరసింహారావు, కృపేందర్ రెడ్డి, పల్లె బోయిన భద్రయ్య, దామ సతీష్, ఉడుత చిరంజీవి, సారంగ నరేష్, సాదా మధుకర్, కాగితపు చంద్రమోహన్, మేకల ప్రవీణ్, పెండల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## చిటకోడూరు రిజర్వాయర్ ఫిల్టర్ బెడ్లను పరిశీలించిన కొమ్మూరి

జనగామ ప్రతినిది, సెప్టెంబర్ 3 (జనంసాక్షి): జనగామ మండలం చిటకోడూరు రిజర్వాయర్ ఫిల్టర్ బెడ్లను ఆకస్మతిక తనిఖీ చేసి జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, నియోజకవర్గ ఇంచార్జ్ కొమ్మూరి ప్రతాప్ రెడ్డి పరిశీలించారు. అనంతరం కొమ్మూరి మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి మరియు ఇతర అధికారులతో మాట్లాడుతూ జనగామ పట్టణ ప్రజలకు నిరంతరం స్వచ్ఛమైన నీరు విడుదల చేయాలి అని అన్నారు. అదేవిధంగా అధికారులు ఎప్పటికప్పుడు ఫిల్టర్ బెడ్లను పరిశీలించి,తగు జాగ్రత్తలు పాటించి , తాగునీరు విషయంలో అధికారులు శ్రద్ధా చూపి ప్రజలకు నీటి విషయంలో ఎక్కడ ఇబ్బందులు రాకుండా చూడాలని అధికారులకు పలు సూచనలు చేశారు. వారి వెంట జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెంచారపు బుచ్చిరెడ్డి,జిల్లా కాంగ్రెస్ నాయకులు చెంచారపు కరుణాకర్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మెరుగు బాల రాజు,నాయకులు తాటి కుమార్,బనుక ప్రభాకర్,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ప్రకాశ్ యాదవ్,చిటకోడూరుకాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిక్కుల వెంకటేష్,రాజు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు తీపి కబురు



**లకెట్టిపేట, సెప్టెంబరు 03 జనం సాక్షి**మంచిర్యాల నియోజకవర్గం రైతులకు ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు తీపి కబురు చెప్పారు. రెండు, మూడు రోజుల్లో ఎరువులు పంపిణీ జరుగుతుందని రైతులు ఆందోళన చెందవద్దని కోరారు. బుధవారం లక్సెట్టిపేటలో దండెపల్లి, హాజీపూర్, లక్సెట్టిపేట మండలాల రైతుల సమావేశంలో హైదరాబాద్ నుంచి వీడియో కాల్ లో మాట్లాడారు.సంబంధిత మంత్రి, ప్రిన్సిపల్ సెక్రటరీ లతో మాట్లాడి 400 టన్నుల ఎరువులు తీసుకువస్తున్నట్లు తెలిపారు. 8,800 బస్తాలలో నాలుగు వేల బస్తాలు దండెపల్లి మండలం, మూడు వేలు లక్సెట్టిపేట మండలంకు, 1200 హాజీపూర్ మండలం, 500 బస్తాలు మంచిర్యాల, నస్పూర్ మండలాలకు కేటాయించనున్నట్లు వెల్లడించారు. ఈనెల 9,10 తేదీల లోవు పూర్తి కోట 72 వేల బస్తాలు సరఫరా అవుతాయని ధీమా వ్యక్తం చేశారు. ఎరువుల కోసం ఆందోళన చెంది భారీ క్యూలై న్ లో నిలుచుని ఇబ్బంది పడవద్దని కోరారు. గ్రామానికి ఎరువులు తీసుకువచ్చి రైతులకు ఇంటి సమీపంలో నే పంపిణీ జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. ఎరువులు అందక ఎకరం పంటకు నష్టం జరిగినా నాదే బాధ్యత అని స్పష్టం చేశారు. రైతులకు ఎల్లవేళలా అండగా ఉంటానని చెప్పారు.పంట నష్టం ఇప్పిస్తావర్షాల వలన పంట నష్టపోయిన రైతులకు పరిహారం అక్టోబర్ మాసం ముగింపు లోపు ఇప్పిస్తానని ప్రేమ్ సాగర్ రావు భరోసా ఇచ్చారు. పంట నష్టం సర్వే జరిగితే తప్ప కేంద్రం పరిహారం విడుదల చేయదని అన్నారు.నీరు ఇంకిపోయిన తర్వాత కేంద్ర, రాష్ట్ర అధికార యంత్రాంగం పంటలు, రహదారులు ఇతర ప్రకృతి నష్టాన్ని పర్యటనలో అంచనా వేస్తారని తెలిపారు. 20 యేండ్లు ఏమి చేశారు20 యేండ్లు అధికారం అనుభవించిన వ్యక్తి రైతులకు ఏమి మేలు చేశాడని ప్రశ్నించారు. వరద నష్టం ఇవ్వడం లేదని కపట ప్రేమ ఒలకపోసే నాయకునికి పంట నష్టం ఎప్పుడు, ఎలా వస్తుందో తెలియకపోవడం ఆయన అజ్ఞానానికి నిదర్శనమని ఎద్దేవాచేశారు. నన్ను నమ్మిన రైతులు, ప్రజానీకానికి ఎలాంటి కష్టాలు రానివ్వనని పునరుద్ఘాటించారు. పూటకో మాట మాట్లాడనని చెప్పింది చేసి తీరుతానని ప్రేమ్ సాగర్ రావు నొక్కి చెప్పారు.ఈ కార్యక్రమం లో జిల్లా అర్జీపిస్ అధ్యక్షులు గడ్డం త్రిమూర్తి,లక్షెట్టిపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చేర్మెన్ ప్రేమ్ చెంద్, పట్టణ అధ్యక్షులు ఎండి ఆరిఫ్, మండల అధ్యక్షులు పింగళి రమేష్, మాజీ మున్సిపాల్ ఫ్లోర్ లీడర్ చెల్ల నాగభూషణం, జిల్లా ఉపాధ్యక్షులు చింత అశోక్ కుమార్, బ్లాక్ కాంగ్రేస్ అధ్యక్షులు నలిమేలా రాజు, డీసీసీ అధికార ప్రతినిధి పూర్ణ చెందర్ రావు, బియ్యల తిరుపతి, దండేపల్లి మండల అధ్యక్షులు అక్కల వెంకటేశ్వర్లు, మడిపెల్లి స్వామిమాజీ సర్పంచులు, వార్డ్ మెంబర్లు, మాజీ కౌన్సలర్ లు మునిసిపల్ వార్డ్ అధ్యక్షులు మరియు రైతులు తదితరులు పాల్గొన్నారు...

## ఈ నెల 12 వరకు అంబేద్కర్ ఓపెన్ డిగ్రీలో ప్రవేశాల గడువు




**బెల్లంపల్లి, సెప్టెంబర్ 3, (జనంసాక్షి)** బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ అధ్యయన కేంద్రంలో డిగ్రీ మొదటి సంవత్సరంలో ప్రవేశానికి దరఖాస్తు చేసుకునేందుకు గడువు ఈ నెల 12వ తేదీ వరకు ఉందని ప్రిన్సిపల్ డాక్టర్ కాంపల్లి శంకర్, కోఆర్డినేటర్ డాక్టర్ ఎన్. ఏకాంబరం తెలిపారు. బీఏ, బీకాం, బీఎస్సీ కోర్సుల కోసం ఇంటర్మీడియట్ లేదా ఓపెన్ ఇంటర్ లేదా రెండేళ్ల ఐటిఐ లేదా పాలిటెక్నిక్ డిప్లమా చేసిన వారు అర్హులని తెలిపారు. ఆన్లైన్లో దరఖాస్తు చేసుకుని ప్రింట్ అవుట్ కు సంబంధిత సర్టిఫికెట్లు జత చేసి కళాశాలలో అందజేయాలన్నారు. ప్రతి సంవత్సరం బెల్లంపల్లిలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గల అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ అధ్యయన కేంద్రం నుంచి వందల మంది విద్యార్థులు డిగ్రీ పూర్తి చేసుకుని పట్టాలు పొందుతున్నారని వెల్లడించారు. మరిన్ని వివరాలకు ఈ క్రింది నెంబర్లను , 9640279766, 9502262490 సంప్రదించాలని కోరారు.

## ప్రమాదవశాత్తు బావిలో కాలుజారి వ్యక్తి మృతి



**చిట్యాల సెప్టెంబర్ 3( జనంసాక్షి)** ప్రమాదవశాత్తు బావిలో కాలుజారి పడి వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలోని దూద్పల్లి గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామస్తులు పోలీసుల కథనం ప్రకారం గ్రామానికి చెందిన రావుల ప్రశాంత్ (27) గ్రామపంచాయతీ సిబ్బంది గా విధులు నిర్వర్తించేవాడు. తన తల్లి పత్తి చేనులో ఉండగా కలవడానికి వెళ్లి అక్కడ ఉన్న పాడుబడిన బావిలో కాలు జారిపడి అందులో చెత్తలో చిక్కుకొని ఉండగా తల్లికి శబ్దం వినిపించింది. ఈ క్రమంలో బావి దగ్గరకు వచ్చి చూడగా నీటిపై తన కొడుకు చెప్పులు కనబడ్డాయి. వెంటనే కుటుంబ సభ్యులు, గ్రామస్తులు పాతాళగరిక సహాయంతో బయటికి తీశారు. మృతుని తల్లి ఐలమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై జి శ్రావణ్ కుమార్ పేర్కొన్నారు.

## గ్రామాల అభివృద్ధిలో ప్రజలు భాగస్వామ్యం కావాలి: డిపిఓ శ్రీనివాస్



**సారంగాపూర్,ఆగస్టు3(జనం సాక్షి)** గ్రామాల అభివృద్ధిలో ప్రజలు భాగస్వామ్యం కావాలని నిర్మల్ జిల్లా పంచాయతీరాజ్ అధికారి శ్రీనివాస్ అన్నారు. బుదవారం స్వర్ణ గ్రామ పంచాయతీ పరిధిలోనే వన స్మశాన వాటిక, డ్రైనేజీ,తడి చెత్తకుండీ, వ్యవస్థతో పాటు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులు పలు అభివృద్ధి పనులను ఆయన పరిశీలించారు. ఆయన వెంట ఎంపీఓ అజీజ్ ఖాన్పంచాయతీ కార్యదర్శి ఉన్నారు.

## కొండ లక్ష్మణ్ బాపూజీ విగ్రహ ఏర్పాటుకు స్థల పరిశీలన

**భూపాలపల్లి, సెప్టెంబర్ 03, (జనం సాక్షి):**పద్మశాలి ముద్దుబిడ్డ తెలంగాణ పోరాట యోధుడు కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహాన్ని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేయడంలో భాగంగా బుధవారం స్థలాన్ని స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పరిశీలించారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం సమీపంలో విగ్రహాన్ని ఏర్పాటు చేయడం కోసం స్థలాన్ని పరిశీలించడం జరిగింది. ఎమ్మెల్యే వెంట పిసిసి నెంబర్ చల్లూరి మధు, కాంగ్రెస్ నాయకులు గూట్ల తిరుపతి, ఇప్పకాయల నరసయ్య ,విగ్రహ ప్రతిష్టాపన కమిటీ నాయకులు ఏలగొండ రాజేంద్రప్రసాద్, అడ్డగట్ల శ్రీధర్, అంకం నరసయ్య, కుసుమ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



## ఇంకుడు గుంతల పనులు త్వరగా పూర్తి చేయాలి : జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్



**భీమదేవరపల్లి సెప్టెంబర్ 03(జనం సాక్షి)** మోడల్ స్కూల్ అభివృద్ధి పనులు కూడా వేగవంతం చేయాలని ఆదేశించారు.హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ములుకనూరులో చేపట్టిన అభివృద్ధి పనులను జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ సమీక్షించారు. బుధవారం ఆమె ములుకనూరుకు పర్యటించి మోడల్ స్కూల్, ఇంకుడు గుంతల నిర్మాణ స్థలం, ఇందిరమ్మ ఇళ్లు, అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా సంబంధిత శాఖల అధికారులతో తక్షణమే పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, గ్రామంలో మురుగునీరు, వర్షపు నీరు నిల్వ ఉండటం వలన స్థానికులు ఇబ్బందులు పడుతున్నారనిగుర్తుచేశారు.రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ ఇటీవల ఇచ్చిన ఆదేశాల మేరకు మోడల్ స్కూల్ సమీపంలో ఇంకుడు గుంతల నిర్మాణానికి మంజూరైన పనులను త్వరగా ప్రారంభించి పూర్తి చేయాలని స్పష్టం చేశారు. నీరు నిల్వ ఉండకుండా శాశ్వత చర్యలు తీసుకోవాలని, ఆ దిశగా అధికారులు ఒదరూ సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. అదేవిధంగా మోడల్ స్కూలులో జరుగుతున్న అభివృద్ధి పనులను కూడా పరిశీలించిన కలెక్టర్, విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా ఆ పనులు ఆలస్యం కాకుండా వేగంగా పూర్తిచేయాలని సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు.విద్యా వసతులు మెరుగుపడితేనే గ్రామీణ ప్రాంతాల పిల్లలకు మెరుగైన అవకాశాలు లభిస్తాయని కలెక్టర్ పేర్కొన్నారు.గ్రామంలో లబ్ధిదారుల ఇళ్ల నిర్మాణ పనులను కూడా ఆమె పరిశీలించారు. ఇందిరమ్మ ఇళ్లు నిర్మిస్తున్న లబ్ధిదారుల వద్దకు వెళ్లి, ఇప్పటివరకుఎంతవరకు బిల్లులు మంజూరయ్యాయి, పనిలో ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఇంటి పనులు త్వరగా పూర్తి చేసుకోవాలని సూచించారు.తరువాత అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్, అక్షయపాత్ర ఫౌండేషన్ ద్వారా సరఫరా అవుతున్న భోజనం నాణ్యతను పరిశీలించారు. చిన్నారులకు అందుతున్న ఆహారం ఎలా ఉందని, సమయానికి వస్తుందా అని అంగన్వాడీ టీచర్లను ప్రశ్నించారు. కేంద్రంలో నమోదు అయిన పిల్లల హాజరు, పోషకాహారం స్థితిగతులను సమీక్షించారు. జిల్లాలో శాశ్వత అభివృద్ధి పనులు వేగంగా పూర్తికావడమే కాకుండా, గ్రామ ప్రజల అవసరాలు తీర్చేందుకు అధికారులు మరింత చురుగ్గా వ్యవహరించాలని కలెక్టర్ స్నేహ శబరీష్ స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మేన శ్రీను,జిల్లా పంచాయతీ అధికారి లక్ష్మీ, రమాకాంత్,పంచాయతీరాజ్ ఈఈ ఆత్మారాం,డీఈ శిరీష,స్థానిక తహశీల్దారు రాజేష్,ఎంపీడీవో వీరేశం. పంచాయతీరాజ్ ఏఈ వినయ్ రెడ్డి, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ సతీష్, ఎంపీవో నాగరాజు,ఏపీవో కుమా రస్వామి,స్థానిక ఈవో పూర్ణచందర్, మాజీ ఉప సర్పంచ్ కొలుగూరి రాజు, తదితరులు పాల్గొన్నారు

## కాళేశ్వరంలో ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యుల పూజలు



**కాళేశ్వరం , సెప్టెంబర్04 , ( జనం సాక్షి).** భూపాలపల్లి జిల్లా లోని ప్రముఖ పుణ్యక్షేత్రం కాళేశ్వర ముక్తీశ్వర స్వామి ని తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ వంకిం వెంకటయ్య మరియు సభ్యులు కొంకటి లక్ష్మీనారాయణ , కుర్సంగి లీలాదేవి , నేనవత్ రాంబాబు నాయక్ లు దర్శించుకున్నారు. వారికి అర్చకులు మర్యాద పూర్వక పూర్ణకుంభ స్వాగతం పలికి స్వామివారికి అభిషేకం అమ్మవారి ఆలయంలో దర్శనం చేయించారు. అనంతరం స్వామి వారి శేష వస్త్రాలతో కార్యనిర్వహణాధికారి ఎస్ మహేష్ సన్మానించగా అర్చకులు ఆశీర్వదించి తీర్థ ప్రసాదం అందజేయడం జరిగినది.

## వాహనాలు పట్టు జారితే...అంతే సంగతి



**మంగపేట సెప్టెంబర్ 03(జనంసాక్షి )**తెలంగాణ రాష్ట్రంలో రెండవ యాదగిరిగుట్టగా సుప్రసిద్ధి చెందిన శ్రీ మల్లూరు హేమాచల క్షేత్రంపై ఇటీ వల కురిసిన భారీ వర్షాల కారణంగా మల్లూరు నుండి హేమాచలం పైకి వెళ్లే మార్గం ఇరువైపుల కోతకు గురై కంకర రాళ్లు రోడ్లపై చేరి ప్రమాదకరంగా దర్శనమిస్తున్నాయి. హేమాచల క్షేత్రం పైకి భక్తుల వాహనాలు వెళ్లే క్రమంలో ప్రధాన ఆర్చి దగ్గర రోడ్డు మార్గంపై కంకర రాళ్ల లతో ప్రమాదకర మారాయని హేమాచలం పైకి వెళ్లే క్రమంలో వాహనాలు పట్టు జారితే... అంతే సంగతి అని భక్తులు ఆవేదనను వ్యక్తపరిచారు. ఇటీవల కురిసిన భారీ వర్షాల వలన హేమాచలం పై రోడ్డు మార్గానికి ఇరువైపులా వరద ప్రవాహంతో మట్టి, కంకర కోతకు గురై రోడ్డు మార్గంపై నిలవడంతో హేమాచలం పైకి భక్తుల వాహనాలు ఎక్కే క్రమంలో వాహనాల యొక్క టైర్లు జారుతున్నాయని ఆ క్రమంలో వాహనాలు అదుపుతప్పి గుట్ట కింద పడే ప్రమాదం ఉందని భక్తులు తమ ఆవేదనను వ్యక్తపరిచారు. ఈ రోడ్డు మార్గంపై దేవాలయ శాఖ అధికారులు, పంచాయతీ అధికారులు వెంటనే స్పందించి భక్తులకు ఎటువంటి అసౌకర్యం లేకుండా చూడాలని భక్తులు కోరారు.

## స్థానిక సంస్థల ఎన్నికలను బలోపేతం చేయడానికి బిజెపి సన్నాహక సమావేశం

**పర్వతగిరి సెప్టెంబర్ 3 : (జనం సాక్షి)** పర్వతగిరి భారతీయ జనతా పార్టీ పర్వతగిరి మండల అధ్యక్షుడు చిమల బిక్షపతి అధ్యక్షతన పార్టీ కార్యాలయంలో బుధవారం మండల సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. పార్టీ సంస్థను బలోపేతం చేయడం మరియు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం చేయడం ఈ సమావేశం లక్ష్యం.ఎన్నికలలో పార్టీ విజయాన్ని నిర్ధారించడానికి బలమైన గ్రామ-స్థాయి సంస్థను నిర్మించడంపై సమావేశం దృష్టి సారించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగామండల ఇంచార్జ్ మాదిరెడ్డి దేవేందర్ రెడ్డి హాజరై మాట్లాడారు. పార్టీ విజయం కొరకు కార్యకర్తలు కష్టపడి పనిచేయవలసిన అవసరాన్ని తెలియజేశారుఅభ్యర్థులను ఎంపిక చేయడం మరియు ప్రచార కార్యకలాపాలను ప్లాన్ చేయడంతో సహ రాబోయే ఎన్నికలకు వ్యూహాలను చర్చించారు అధిక ఓటింగ్ శాతం ఉండేలా బూత్ కమిటీల ద్వారా గ్రామాల్లో బలమైన నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేయాలని తెలిపారు.జిల్లా ఉపాధ్యక్షుడు పట్టాపురం ఏకాంతం గౌడ్ మాట్లాడుతూ స్థానిక కార్యకర్తలకు మార్గదర్శకత్వం అందించారు ఈ సమావేశంలో ప్రధాన కార్యదర్శులు బత్తిని దేవేందర్ జాటోత్ రవి యువమోర్చా మండల అధ్యక్షుడు గొల్లపెల్లి సంతోష్ కుమార్, వీరస్వామి నవీన్ నర్సయ్య, మధు వంటి ఇతర కార్యకర్తలు సహ మండల నాయకులు పాల్గొన్నారు.

## ఉధృతంగా ప్రవహిస్తున్న గోదావరి నది

### పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్

**ములుగు ప్రతినిధి,సెప్టెంబర్ 03(జనంసాక్షి).**గోదావరి నది పరివాహక ప్రాంతమైన మంగపేట మండలంలోని కమలాపురం లోని ఇంటెక్ వెల్ వద్ద గోదావరి నది ఉధృతిని ములుగు జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్ సందర్శించారు. ఈ సందర్భంగా ములుగు జిల్లా ఎస్పీ ఒక ప్రకటన ద్వారా మాట్లాడుతూ ఇటీవల కురిసిన భారీ వర్షాల నేపథ్యంలో గోదావరి నదికి వరద పెరిగి ఉధృతంగా ప్రవహిస్తున్న తరుణంలో ముంపు ప్రాంతాల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అలాగే ఎవరూ కూడా చేపల వేటకు వెళ్లడం కానీ, పడవలలో నదులు దాటడం కానీ చేయకూడదని హెచ్చరించారు.విపత్కర పరిస్థితులు ఎదురైతే ప్రజలు పోలీస్ శాఖ సహాయం తీసుకోవాలని, డైల్ 100 ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఎటువంటి విపత్కర పరిస్థితులు ఎదురైన వాటిని ఎదుర్కొనేందుకు జిల్లా పోలీస్ శాఖ సంసిద్ధంగా ఉందని, ముంపు ప్రాంతాల ప్రజలకు తక్షణ సహాయం కోసం జిల్లా విపత్తు ప్రతిస్పందన దళాలు (డిడిఆర్ఎఫ్) బృందాలను ఏర్పాటు చేయడం జరిగింది అని ఈ సందర్భంగా తెలియజేశారు.ఈ సందర్భన లో ఏటూరునాగారం ఏ ఎస్పీ శివ ఉపాధ్యాయ, సీఐ ఏటూరునాగారం శ్రీనివాస్, ఎస్సై ఇన్స్పెక్టర్ శంకర్, ఎస్సై మంగపేట టీవిఆర్ సూరి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# సామాజిక ఆసుపత్రి సమస్యలను పరిష్కరించాలి

### ఏరియా ఆసుపత్రిగా మార్చి మెరుగైన వైద్యాన్ని అందించాలి

### డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి అనుగంటి వెంకటేష్



**ఏటూరునాగారం,సెప్టెంబర్ 03(జనంసాక్షి).**మండల కేంద్రంలోని సామాజిక ప్రభుత్వ ఆసుపత్రిలో 100 పడకలకు పెంచి అన్ని రకాల వైద్య సేవలను ప్రజలకు అందించాలని, ఆసుపత్రి లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి అనగంటి వెంకటేష్ అన్నారు.బుధవారం రోజున భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ) ఏటూరునాగారం మండల కమిటీ ఆధ్వర్యంలో సామాజిక వైద్యశాల (సి ఎచ్ సి) లోని సమస్యలపై సర్వే చేయడం జరిగింది. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఏటూరునాగారం ప్రభుత్వ ఆసుపత్రి కి చుట్టుప్రక్కల మండలాల నుండి ప్రజలు వైద్యం కొరకు వస్తున్నారు. ఆసుపత్రిలో 30 పడకలే ఉన్నాయి. ప్రభుత్వం 50 పడకలకు అప్రూవ్ చేసినా భవనానికి నిధులు కేటాయించామని చెబుతున్నా నేటికీ శంకుస్థాపన చేయడం లేదు. అదేవిదంగా టీ హబ్ లో పరికరాలు లేవు, బ్లడ్ బ్యాంక్ ఉన్నా ప్లేట్ లెట్స్ కీ లైసెన్స్ లేకపోవడంతో ప్లేటలెట్స్ కోసం వేరే ఆసుపత్రులకు వెళ్లాల్సి వస్తుందని అన్నారు. సీజనల్ వ్యాధులతో ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని వైద్యాధికారులు గ్రామ గ్రామాన ఉచిత మెడికల్ క్యాంపులు పెట్టాలని అన్నారు. ప్రభుత్వం కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ని ఏరియా ఆసుపత్రిగా మార్చి 100 పడకలకు పెంచి మెరుగైన వైద్యాన్ని అందించాలని అన్నారు. డాక్టర్లను, స్టాఫ్ నర్స్ లను, సిబ్బందిని పెంచాలని, రెగ్యులర్ డాక్టర్స్, నర్స్ లను, సిబ్బంది ని నియమించాలని అన్నారు. నూతన భవన నిర్మాణ పనులను ప్రారంభించాలని ప్రజలకు మెరుగైన వైద్యాన్ని అందించాలని డిమాండ్ చేసారు. జిల్లా మంత్రి, స్థానిక ఎమ్మెల్యే స్పందించి ఆసుపత్రి లోని సమస్యలను పరిష్కరించండం కోసం చొరవ చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నరేష్, జిల్లా నాయకులు అరుణ్, లాజర్, కృష్ణబాబు, రాఘవేంద్ర, నాగేశ్వరరావు, రాజు, మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ ఎ.సుధాకర్ మెమోరియల్ నర్సింగ్ హోమ్‌లో ఆరోగ్యశ్రీ సేవలు ప్రారంభం



**భీమదేవరపల్లి సెప్టెంబర్ 03(జనం సాక్షి) :** ప్రజల రాజీవ్ ఆరోగ్యశ్రీ శ్రేయస్సే ప్రధాన లక్ష్యంగా తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వం అమలు చేస్తున్న రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం కింద మరిన్ని వైద్యసేవలు ముల్కనూరులో అందుబాటులోకి వచ్చాయి డాక్టర్.టి.సుధాకర్ అన్నారు.బుధవారం హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూరులోని డాక్టర్ ఎ. సుధాకర్ మెమోరియల్ నర్సింగ్ హోమ్లో ఆరోగ్యశ్రీ సేవలను ప్రముఖ వైద్యుడు డాక్టర్.టి.సుధాకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,ఆసుపత్రిలో ఇప్పటికే యూరాలజీ విభాగంలో సేవలు అందుబాటులో ఉన్నాయని, త్వరలోనే యాక్సిడెంట్ కేసులకు కూడా వైద్యం ప్రారంభించనున్నట్టు తెలిపారు. అలాగే కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఆయుష్మాన్ భారత్ ఆయుష్మాన్ భవ కార్డు ద్వారా ఆయుష్ వైద్య సేవలు కూడా ఈ హాస్పటల్‌లో లభించనున్నాయని వివరించారు.గ్రామీణ స్థాయి ప్రాంతాల్లోని నిరుపేదలకు కార్పొరేట్ తరహాలో వైద్యాన్ని అందించడమే ధ్యేయంగా పనిచేస్తున్నామని ప్రముఖ వైద్యులు స్పష్టం చేశారు. అనంతరం మాజీ ఉపసర్పంచ్ కులుగూరి రాజు మాట్లాడుతూ అప్పుని డాక్టర్ సుధాకర్ స్థాపించిన ఈ ఆసుపత్రి ద్వారా ఎన్నో పేద, బలహీన వర్గాల ప్రజలు వైద్య సేవలు పొందారు. పల్లెలు,తండాలు,దూర ప్రాంతాల ప్రజలకు జీవం దక్కింది. ఆయన మరణం తర్వాత ఈ ఆసుపత్రి మూతపడుతుందేమో అన్న ఆందోళనలో ప్రజలంతా ఉన్న సమయంలో,తిప్పన్ డాక్టర్ సుధాకర్ ముందుకు వచ్చి మళ్లీ అదే స్థాయిలో సేవలు అందించడం ప్రజలకు పెద్ద ఉపశమనం అన్నారు. ఆయన వైద్యాన్ని వ్యాపారంగా కాకుండా సేవగా భావిస్తూ,డబ్బు ఉన్నా లేకున్నా ప్రతి రోగికి చికిత్స అందించడం గొప్పతనం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ అప్పని పద్మ భిక్షపతి, జేపీసీ మండల చైర్మన్ ద్యగల సారయ్య,మాజీ సర్పంచ్ మాడుగుల కొమురయ్య,చిట్టింపల్లి ఐలయ్య,కొమురవెల్లి చంద్రశేఖర్ గుప్తా,ఊస కోయిల ప్రకాష్,సిపిఐ నాయకులు ఆదరి శ్రీనివాస్,ఎల్లూరి ప్రభాకర్,దార్ల శ్రీనివాస్, ఎద్దులపురం తిరుపతి, పత్తిపాక కొమురయ్య, వేణు,శనిగరపు సదానందం,ఉప్పుల కుమారస్వామి ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యేకి వినతి పత్రం అందజేసిన కొండుకూర్ గ్రామస్తులు

**కడెం, సెప్టెంబర్ 3 (జనంసాక్షి) :** కడెం మండలంలోని కొండుకూర్ గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్నటువంటి సమస్యల పట్ల గ్రామస్తులు నియోజవర్గ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ కు బుధవారం రోజున మండల కేంద్రంలో వినతి పత్రం అందజేశారు. గ్రామంలో లబ్ధిదారులకు నూతనంగా నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్లకు వెళ్లే దారికి విద్యుత్ సౌకర్యం లేదు అని ఎమ్మెల్యేకి తెలిపారు. మరియు అదే దారిలో పలు ఆలయాలు, చెరువు, బతుకమ్మ ఘాట్, స్మశాన వాటిక, మరియు ఆ దారిలో రైతులు కూడా తమ పంట పొలాలకు వెళ్తూ ఉంటారని, ఆ దారిలో విద్యుత్ సౌకర్యం లేకపోవడంతో గ్రామస్తులు చాలా ఇబ్బంది పడుతున్నామని వెంటనే సమస్యల పట్ల ఎమ్మెల్యే స్పందించి సమస్యని పరిష్కరించి విద్యుత్ సౌకర్యం కల్పించాలని గ్రామస్తులు కోరుతూ వినతి పత్రం అందజేశారు. దానికి ఎమ్మెల్యే బొజ్జు పటేల్ సానుకూలంగా స్పందించి త్వరలోనే సమస్య పట్ల విద్యుత్ అధికారులతో మాట్లాడతా మీ సమస్యల్ని పరిష్కరిస్తానని గ్రామస్తులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు పొద్దుటూరి సతీష్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ సంతోష్ రెడ్డి, రాజన్న, శ్రీనివాస్, సత్యం చారి, నాగరాజు, గంగారం, గంగన్న గ్రామస్తులు తదితరులు ఉన్నారు.



## భూగర్భ గనిలో గుండెపోటు వచ్చే సమయంలో శరీరంలో జరిగే మార్పులపై అవగాహన సదస్సు

**భూపాలపల్లి, సెప్టెంబర్ 3 (జనం సాక్షి) :** భూగర్భ గనిలో గుండెపోటు వచ్చే ముందు శరీరంలో జరిగే మార్పుల గురించి అవగాహన సదస్సు భూపాలపల్లి ఏరియా జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్ రెడ్డి సూచన మేరకు , ఏరియా చీఫ్ మెడికల్ ఆఫీసర్ పద్మజ ఆదేశాల మేరకు హెల్త్ ఆఫీసర్ పద్మ భూపాలపల్లి ఏరియా లోని కేటీకే ఓసి 2 ఉపరితల గని , కేటీకే -6 ఇంక్లైన్ భూగర్భ గని ఆవరణలో నిర్వహించిన కార్యక్రమంలో మాట్లాడుతూ..గుండెపోటు వచ్చే ముందు మన శరీరం లో వచ్చే మార్పులు , రాకుండా తీసుకోవాలసిన, ఆహారపు అలవాట్లు వ్యాయామం గురించి ఉద్యోగులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వచ్చినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు గుండెపోటు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై కార్మికులకు పూర్తి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గని మేనేజర్ లు రమాకాంత్ ,సంపత్ ,సేఫ్టీ ఆఫీసర్లు నజీర్,నాగరాజు , సంక్షేమ అధికారులు , ప్రశాంత్,దీప పొద్దర్ మరియు గని అధికారులు, సూపర్వైజర్ లు యూనియన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# వాజేడు, వెంకటాపురం మండలాలలో మీసేవ సెంటర్ల ఆకస్మిక తనిఖీలు



- నిర్ణీత రుసుము కంటే ఎక్కువ వసూలు చేస్తే చర్యలు తప్పవు.
- అతి త్వరలో నూతన ఆధార్ సేవ కేంద్రాలు ఏర్పాటు.
- ఈ -డిస్ట్రిక్ట్ మేనేజర్ దేవేందర్.
- ములుగు జిల్లాలో వరుస తనిఖీలు.
- మీసేవ ఆపరేటర్లు ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉండి సేవలు అందించాలి.

**ములుగు ప్రతినిధి, సెప్టెంబర్ 03(జనంసాక్షి) :** వాజేడు మరియు వెంకటాపురం (నూ) లోని జగన్నాధపురం, పేరూరు, వాజేడు, ఆలుబాక, పాత్రపురం, మొర్రివానిగూడెం మీసేవ కేంద్రాలను ఈ - డిస్ట్రిక్ట్ మేనేజర్ దేవేందర్ ఆకస్మిక తనిఖీ చేశారు. మీసేవ కేంద్రాలను ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉండి ఈ ఎస్ డి గైడ్లైన్స్ ప్రకారం మీ సేవ కేంద్రాన్ని నడపవలనని సూచించారు. ఆపరేటర్లు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి అన్ని రకాల మీసేవ, భూభారతి మరియు మిగతా ఆన్లైన్ సర్వీస్ లను ప్రజలకు అందించాలని సూచించారు. మీసేవ సెంటర్లో తప్పకుండా సిటిజెన్ చార్టర్, భూభారతి కి సంబంధించిన ఫ్లెక్సీలు, మీసేవ లోగో, మరియు తాహసిల్దార్, ఈడీఎం, పరిష్కారం కాల్ సెంటర్ల యొక్క ఫోన్ నెంబర్లు తప్పనిసరిగా ఉండవలెనని ఆదేశించారు. వాజేడు మరియు వెంకటాపురం మండల ప్రజలు ఆధార్ సేవల గురించి ఇబ్బందులు పడుతున్న విషయం గుర్తించి అదనపు కొత్త ఆధార్ సెంటర్ ని మండల కేంద్రంలలో అతి త్వరలో ఏర్పాటు చేస్తామని తెలిపారు. కళ్యాణ లక్ష్మి భర్త మరియు డెత్ సర్టిఫికెట్లు ఎలాంటి తప్పులు లేకుండా నమోదు చేయాలని మరియు మీసేవ ఆపరేటర్లు ప్రజల పట్ల సున్నితంగా ఉంటూ వారికి మీసేవ సర్వీసులను మరియు ఇతర అన్ని రకాల ఆన్లైన్ సేవలను అందించాలని ఆదేశించారు. నిర్ణీత రుసుము కంటే ఎక్కువ రుసుము దరఖాస్తుదారుడు నుంచి తీసుకున్నట్లయితే తప్పనిసరిగా అట్టి మీసేవ సెంటర్ పై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మీసేవ జిల్లా మేనేజర్ పోలోజు విజయ్ మరియు మీసేవ సెంటర్ నిర్వాహకులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు సైబర్ నేరాల పై అవగాహన సదస్సు

**శాయంపేట సెప్టెంబర్ 3 (జనం సాక్షి) :** శాయంపేట మండలంలోని జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో శాయంపేట ఎస్సై పరమేశ్వర్ విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఎస్సైమాట్లాడుతూ ..విద్యార్థులు మొబైల్స్ వాడేటప్పుడు వేరే వ్యక్తులు ఫోన్ చేసి ఓటిపిలు అడిగితే చెప్పకూడదని తెలిపారు .అదే విధంగా మొబైల్స్ కు తెలియని వ్యక్తులు పంపించిన లింకులను ఓపెన్ చేయకూడదని ,ఒకవేళ ఓపెన్ చేస్తే మన పూర్తి సమాచారం వాళ్లకు తెలిసిపోతుందని విద్యార్థులకు చెప్పారు. ఆన్లైన్ గేమ్స్ ఆడకూడదని తెలియజేశారు. గంజాయి, డ్రగ్స్ వంటి మాదకద్రవ్యాలు వాడటం వల్ల వచ్చే దుష్పరిణామాలు గురించి విద్యార్థులకు తెలియచెప్పారు. ఈ కార్యక్రమంలో శాయంపేట ఏ ఎస్సై కుమారస్వామి, పోలీస్ కానిస్టేబుల్స్ ,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీకి సిద్ధం

**యువ కాంగ్రెస్ నాయకుడు మాడుగుల సంపత్ కుమార్**

**భీమదేవరపల్లి: సెప్టెంబర్ 03(జనం సాక్షి) :** స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీకి సన్నద్ధమవుతున్న యువ కాంగ్రెస్ నాయకుడు, మండల కార్యదర్శి మాడుగుల సంపత్ కుమార్ తన బహిరంగ ప్రకటనతో రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారారు. రిజర్వేషన్లు అనుకూలిస్తే ఖచ్చితంగా పోటీ చేస్తాను. ప్రజా ఆశీర్వాదం,పార్టీ అండతో గ్రామ అభివృద్ధి కోసం నిస్వార్థంగా సేవ చేయడానికి సిద్ధంగా ఉన్నానని ఆయన స్పష్టం చేశారు. కొంత కాలంగా కాంగ్రెస్ పార్టీ కోసం కృషి చేస్తూ, పార్టీ సిద్ధాంతాలను పునరుద్ఘాటిస్తూ, యువతతో పాటు పెద్దలను ఏకం చేసి పలు అభివృద్ధి కార్యక్రమాల్లో చురుకుగా వ్యవహరిస్తున్నట్లు ఆయన వివరించారు.

# వైద్యం, విద్యపై ప్రత్యేక దృష్టి సారించాలి

పరిశీలించారు.ఈ యూనిట్‌ను దేశవ్యాప్తంగా బ్రాండ్‌గా తీర్చిదిద్దాలని, టాటా మాదిరి ప్రసిద్ధ లోగో రూపొందించాలని సూచించారు. యూనిట్‌లో తయారైన ఆహార పదార్థాలను కొనుగోలు చేసి డబ్బులు చెల్లించారు. మిల్లెట్స్‌తో చేసిన ఆహారాన్ని రుచి చూసి అభినందించారు. యూనిట్ నిర్వహణ బాగా ఉందని ప్రశంసించారు. ఈ కార్యక్రమాల్లో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, డిఆర్డీఓ బాల కృష్ణ, తహసిల్దార్ మధురకవి సత్యనారాయణ స్వామి, ఎంపిడిఓ ఎల్ భాస్కర్ ,ఎంఈఓ ఊరుగొండ ఉప్పలయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులు దేసు సతీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సంఘాల అభివృద్ధే మా ధ్యేయం

కావాలన్నారు. అనంతరం మండలంలోని పెరకపల్లి గ్రామంలో నూతన అంగనవాడి భవన నిర్మాణానికి,మండల కేంద్రంలో హెల్త్ సబ్ సెంటర్ నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో డీఆర్ డి వో పిడి విజయలక్ష్మి, మండల తహసిల్దార్ విశ్వంబర్,మార్కెట్ కమిటీ చైర్మన్ పడిగెల భూషణ్, సహకార సంఘం చైర్మన్ రామడుగు శైలజ రమేష్ రావు, ఐకెపి సిబ్బంది,కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.